సంపుటం 12 సంచిక 192 రిజిస్టర్ నం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

22—7—1959 హైదరాబాద్ బుధవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

4 పేజీలు 7 నయాపైసలు

సికింద్రాబాద్‌లో 12 చౌక బియ్యం షాపులు

సికింద్రాబాద్, జూలై 21: నగరంలోని 24 నివాసక వర్గాలలో 12 చౌకబియ్యం షాపుల్ని నిర్వహించాలని సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేటి ప్రత్యేక సమావేశంలో నిర్ణయించినది. ఇందుకు ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుచేయబడింది. తగు ఉద్యోగుల్ని నియమించే అధికారం కమిషనర్‌కు యివ్వబడింది. ఈ షాపులకు బియ్యాన్ని సరఫరా చేసేందుకు రాష్ట్రప్రభుత్వానికి రు. 1 లక్ష యివ్వడానికి కార్పొరేషన్ అధికారమిచ్చింది. శ్రీ సర్దార్ సింగ్ తీర్మానాన్ని ప్రతిపాదించగా, శ్రీ సత్యనారాయణగుప్త, జె. వెంకటేశం, మల్లికార్జునరావు, అయ్యయ్య బలపరిచారు

త్వరలోనే కేరళ ప్రభుత్వ పతనం?

త్రివేంద్రం, జూలై 21: కేరళ మంత్రివర్గం బర్తరఫ్ చేయబడే సమయం దగ్గరపడిందనీ, లోగడకంటె యిప్పుడు ఆ అవకాశాన్ని ప్రస్ఫుటంగా కనిపిస్తున్నదనీ కేరళ అంతర్గత రాజకీయాలలో యితరులు పర్యటిస్తూ ప్రస్తావించగా కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ అన్నారు. కమ్యూనిస్టులు ప్రభుత్వంనుండి వైదొలగేవరకూ ఆందోళన కొనసాగుతుందని ఆయనన్నారు. అవసరమైతే ఆందోళనను మరింత విస్తృతం చేయగలమన్నారు. జైళ్ళలో మంచి ఆహారం లేక నిన్న కొందరు ఖైదీలు తిండి తినలేదన్నారు.

జమ్ము - కాశ్మీర్‌లో సంభవించిన వరదలకు 139 మంది మృతి

ప్రభుత్వ ఆస్తినష్టమే రు. 10 కోట్ల వరకూ ఉన్నదని బక్షీ వివరణ

బాధితులకు యితోధికంగా పరిహారం, ఋణాలమంజూరి

శ్రీనగర్, జూలై 21

"జూలై ప్రారంభంలో జమ్ము, కాశ్మీర్‌లో సంభవించిన వరదల వలన 139 మంది చనిపోయారు. పబ్లిక్ ఆస్తి యే రు. 10 కోట్లవరకూ నష్టమయినది" అని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

189 మంది మనుష్యులే గాక 10,000 కు పైగా పశువులు వరదల్లో కొట్టుకొనిపోయినవన్నారు. రోడ్లు, వంతెనలు, పంట కాల్వలకు తీవ్రమైన నష్టం కలిగినదనీ, రు. 2 న్నర కోట్ల వరకూ ఆ నష్టం ఉంటుందనీ ఆయన అన్నారు. కాశ్మీర్ లోయలోని రెండింట ఒక వంతు పవర్ హౌస్ [మొరోరా లోనిది] జీలంనది వరదలకు పూర్తిగా చెడిపోయినదనీ పవర్ హౌస్‌లకు రు. 50 లక్షల నష్టం సంభవించినదని అన్నారు.

పంటలోనున్న 2 లక్షల ఎకరాల భూమి కాశ్మీర్ లోయలో వరదలకు నష్టపడిందని ఆయనన్నారు- పాకిస్తాన్‌కు కొట్టుకొనిపోయిన కలపవిలువ కాలు ఉంటుందన్నారు.

వ్యవసాయ ఆస్తికి సంబంధించినంత వరకూ, రైతులదుస్థితిని అవగాహనగా తీసుకొని ప్రజలు నష్టపోయినవారు భూముల్ని కొనకుండా గ్రామీణ ప్రాంతాలలో భూమి అమ్మకం, కౌలు, తనఖాలను నిషేధిస్తూ త్వరలో ఒక ఆర్డినెన్సు జారీ చేయబడుతుందని ఆయనన్నారు భూమిశిస్తు రద్దుచేయబడుతుంది- నష్టపడినవారిలో 12- 50 సంవత్సరాలమధ్యవారికి మనిషికి రు. 1000. 12 లోపు, 50 పైబడిన వయస్సు వారికి రు- 500 రొక్కం నష్టపరిహారంగా యివ్వబడుతుంది.

తమ ఇళ్లు, పశువులు కోల్పోయిన రైతులకు పంపిణీ చేయడానికి రు. 80 లక్షల తక్కావీ ఋణాలు మంజూరు చేయబడినవని ప్రధాని బక్షీ అన్నారు. ఇల్లుపూర్తిగా నాశనమైన రైతుకు రు. 500, సగం పాడయిన రైతుకు రు. 800 యివ్వబడును. ఋణాల్ని బదువాయించడాలలో చెల్లించాలి, ప్రభుత్వం రిలీఫ్ కిలిరాల్ని వెలకొల్పరన్నారు.

కాల్వల మరమ్మతు, రోడ్లపనులు కట్టలుపోయడంలాటి పని వరద బాధితులకు కల్పించబడుతుందనీ, జాతీయ వికాస సేవావధకంక్రింద పంచాయితీలు యీపనిని చేపట్టగలవనీ ఆయనన్నారు ప్రభుత్వ ఏజన్సీలు యిప్పటికే కొంతపనిని చేసినవన్నారు-

రష్యా షరతు విధిస్తే సమావేశాలకు స్వస్తి

పశ్చిమ రాజ్యాల హెచ్చరిక

జెనీవా, జూలై 21

జర్మనీ పునరేకీకరణకు అఖిల జర్మన్ కమిటీని ఏర్పాటు చేయాలనే సోవియట్ ప్రతిపాదనే రాయబారాల్ని కొనసాగించడానికి పరతుగాఉంటే రెండు నెలలుగా యిక్కడ జరుగుతున్న విదేశాంగ మంత్రుల సమావేశాలు ఆకస్మాత్తుగా ముగించబడుతాయని పశ్చిమ దేశాలుసోవియట్‌కు హెచ్చరికచేసినవి,

అమెరికా విదేశాంగమంత్రి క్రిస్టియన్ హెర్టర్ నేడు ప్రయివేటు సమావేశంలో సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికోకు యీ విషయం చెప్పారు.

తన ప్రతిపాదన పరతుగా ఉంటుందా అని ప్రశ్నించగా గ్రోమికో స్పష్టమైన జవాబివ్వలేదు. ఏ విషయమూ రెండు రోజులలోగా స్పష్టపడుతుందనుకొంటున్నారు.

కచ్ జిల్లాలో మృతుల సంఖ్య 21కి పెరుగుదల

రాజకోట, జూలై 21: కచ్‌జిల్లాలో సంభవించిన వరదలలో మృతులసంఖ్య 21 కి పెరిగింది. గతవారంలో సంభవించిన యీవరదలకు చాలఆస్తి నష్టమవడమేగాక, రాకపోకలకు తీవ్రమైన అవరోధం కల్గింది.

నెహ్రూ మైసూరు పర్యటన రద్దు

న్యూఢిల్లీ, జూలై 21

ప్రధాని శ్రీ నెహ్రూ ఈనెల 26 నుండి 29 వరకు తాను మైసూరులో జరుపవలసి ఉన్న పర్యటనను రద్దు చేసుకున్నారు.

చదువు నేర్చుకొనే వారికి గ్రంథాలు

వ్రాసిన పదిమంది భారతీయ గ్రంథకర్తలకు వెయ్యేసిరూపాయల బహుమతి యివ్వాలని భారతప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 21

కమ్యూనిటీ అభివృద్ధి, జాతీయ విస్తరణ సేవాబ్లాకులలో చదువు నేర్చుకొంటున్నవారి కొరకు వ్రాయబడిన ఉత్తమ గ్రంథాలు పదింటికి రు. 1000 చొప్పున బహుమతులివ్వాలని భారత ప్రభుత్వము నిర్ణయించినది.

ఈగ్రంథాలు భారతదేశ సాంస్కృతిక ఐక్యత, కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం సాధించిన ప్రగతి, చరిత్ర భారతదేశ రాజకీయ, సాంఘికచరిత్ర భారత ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యం, స్వాతంత్ర్యసమర చరిత్రలను గురించి వ్రాయబడాలని అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

పుస్తకాలను, లిఖిత ప్రతులను భారత ప్రాంతీయభాష దేనిలోనైనా సమర్పించవచ్చును. అవి తెలికభాషలో ఉండి చదువు నేర్చుకొనేవారిని ఆకర్షించాలి.

అవి సుమారు 80 పేజీలు (20వేల మాటలు) కలిగి ఉండాలి. తగు చిత్రపటాలుండవచ్చును-

ఈ పోటీలో పాల్గొన గోరువారు విద్యాశాఖ (ఎస్.డబ్ల్యు.2) అసిస్టెంట్ ఎజ్యుకేషనల్ అడ్వయిజర్‌కు వ్రాయాలి.

జూలై 25న హైదరాబాద్‌కు చిన్మయానంద్‌జీ రాక

తిరిగి 26న కాకినాడ ప్రయాణం

హైదరాబాదు, జూలై 21

లోగడ ఒకసారి హైదరాబాద్ వచ్చి తన ఆధ్యాత్మికోపన్యాసాలద్వారా వేలాది స్త్రీ పురుషుల్ని ఆకర్షించిన స్వామి చిన్మయానందజీ బొంబాయినుండి జూలై 25వ తేదీన హైదరాబాద్ వస్తారు 26వ తేదీనబయలుదేరిఆయన కాకినాడ వెళ్ళగలరు.

ఆమధ్య హైదరాబాద్ వచ్చినప్పుడు ఒకసమావేశంలో ఉన్యసిస్తున్న స్వామి చిన్మయానందజీని యిందు చూడవచ్చును. ప్రక్కనున్నవారు స్వామిరామానంద తీర్థ (ఎం పి.)

కేరళలో కేంద్రజోక్యం ఉండి తీరుతుంది

అయితే అది యిప్పుడే ఉంటుందో కొంత కాలం అయిన తరువాతనో చెప్పలేనని ఢిల్లీనుండి వచ్చిన పద్మనాభన్ ప్రకటన

త్రివేండ్రం, జూలై 21

కేరళలోని పరిస్థితిని భారత ప్రజలకు వివరించి చెప్పడానికై తాను వారమురోజుల పాటు యితర రాష్ట్రాలలో పర్యటించవలకల్పించానని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ విలేఖరులకు చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఐదుగురు కాంగ్రెసు నాయకులు కేరళ పరిస్థితిని పరిశీలించే నిమిత్తము జూలై 26 న యిక్కడికి వస్తున్నారని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వ బాధ్యతను అది నిర్వహించేటట్లు ఒత్తిడి తేవడానికి దేశంలోని ప్రజాస్వామ్య దృక్పథంగల ప్రజలు ఆందోళన చేయాలనే కమ్యూనిస్టుపార్టీ ఆందోళనను ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీ లెదిరింపులకు లొంగక ఎప్పుడు ఏమి చర్యను గైకొన్నాలో ఆచర్యనుగైకొంటుందన్నారు. భారత దేశములోని కమ్యూనిస్టుయేతర పార్టీలన్నీ కేరళ ప్రభుత్వాన్ని రద్దుచేయమనును, మళ్ళీ ఎన్నికలను [illegible]వి-

రాయబారాలు జరగాలనే కమ్యూనిస్టుపార్టీ సూచనను ప్రస్తావించి, మూల సిద్ధాంతాలలోనేగల విభేదాలు రాయబారాలవలన పరిష్కారం కావన్నారు-

కేంద్ర జోక్యం తప్పదు

మద్రాసులో పద్మనాభన్

మద్రాసు, జూలై 21: ఢిల్లీనుండి యిక్కడికి వచ్చిన కేరళ విమోచన సమర సమితి అధ్యక్షుడు శ్రీ మన్నాత్ పద్మనాభన్ విలేఖరులతో ముచ్చటిస్తూ కేంద్ర జోక్యం తప్పనిసరిగా ఉంటుందన్నారు. అయితే అది ఇప్పుడే జరుగుతుందో, కొంత కాలం అయిన తరువాతనో చెప్పజాలనన్నారు.

తాను కేంద్ర మంత్రులు, తదితరులతో ఢిల్లీలో జరిపిన చర్చల ఫలితంగా ఆ అభిప్రాయానికి వచ్చానన్నారు. కేరళలోని అశాంతిని వారంతా గ్రహించారనీ మళ్ళీ ఎన్నికలు జరగడమే సమస్యకు పరిష్కారమార్గమనీ వారుఅభిప్రాయపడుతున్నారనీ ఆయనన్నారు-

కమ్యూనిస్టుపాలనలో జీవించడమే కష్టమయిపోతున్నదని కేంద్ర మంత్రులకు చెప్పడానికే తాను ఢిల్లీ వెళ్ళానని, జోక్యం కలిగించుకొని కమ్యూనిస్టు ప్రభుత్వానికి స్వస్తి చెప్పించడం వారి కర్తవ్యమనీ ఆయనన్నారు.

ప్రశ్న: ఏ విధమయిన జోక్యం ఉంటుందనుకొంటున్నారు.

జవాబు: రాజ్యాంగంలోని అధికారాలక్రింద కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దుచేసి జనరల్ ఎన్నికలు జరపడమే.

కమ్యూనిస్టు మంత్రివర్గంతో రాయబారాలు జరిగే ప్రశ్నే లేదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలవారు ఐక్యంగా పోరాడితే వారు ఎన్నికలలో గెలిచి ప్రభుత్వాన్ని స్థాపించగలరని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు ప్రభుత్వానికి సమర్థన

తిరువెల్లి, జూలై 21: ఏలయంకొట్టాయ్ కమ్యూనిస్టుపార్టీగత రాత్రి ఏర్పాటుచేసిన బహిరంగసభలో కేరళ మంత్రివర్గాన్ని బలపరుస్తూ, యీ రాష్ట్ర వ్యవహారంలో జోక్యం కలిపారాలమిక మంత్రిత్వశాఖ ఆదనపు కార్యదర్శి, శ్రీ కె- బి-లాల్ కూడా యిందులో ప్రసంగిస్తారు.

ఇటీవల కలకత్తాలో జరిగిన మైకా ఎగుమతిఅభివృద్ధి సంఘం సమావేశంలో యీ సమావేశం జరపాలని నిశ్చయించారు-

సిమెంట్‌లో బూడిద!

హైదరాబాద్, జూలై 21

బజారులో చాలా కొట్లలో విక్రయించబడుతున్న సిమెంటు బస్తాలలో కొంత బూడిద కూడా ఉంటున్నదని లింగోజీగూడ [సరూర్‌నగర్] పంచాయితీ సర్పంచ్ శ్రీ మద్దూరు రామేశ్వరరావు ప్రభుత్వదృష్టికి తెచ్చారు.

సి. ఐ. డి. లచే ఆకస్మిక తణిఖీలను జరిపించి బూడిద కలిపిన సిమెంటును విక్రయిస్తున్న వారిపై తగు చర్యగైకొనాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

మళ్ళీ అమెరికా రాకెట్ ప్రయోగం

కేప్ కానావరల్, జూలై 21

1500 మైళ్ళ దూరం ప్రయాణం చేయడానికి ఉద్దేశించి ప్రయోగించబడిన 65 అడుగుల పొడవుగల అమెరికా రాకెట్ విడువబడిన నిముషములోనే పేలిపోయింది.

అంతరదేశీయ అట్లాస్ ఒకటి అయ ప్రదంగా ప్రయోగించ బడినట్లు కనబడిన రెండు గంటలకు యీ రాకెట్ ప్రయోగించబడింది. అట్లాస్ మాత్రం 5,500 మైళ్ళ దూరం వెళ్ళినది. దాని ముక్కుకు అమర్చబడిన కోన్‌ను సముద్రంలో పడగా తీశారు-

తూర్పు కల్లాడలో నిషేధాజ్ఞలు

క్విలన్, జూలై 21

తూర్పు కల్లాడ గ్రామ పరిహద్దులలో యెక్కడా ప్రదర్శనలూ, సమావేశాలూ జరపరాదని క్విలన్ ఎగ్జిక్యూటివ్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ 144 సెక్షన్ విధించారు.

నేటినుండి యీ నిషేధాజ్ఞ 15 రోజులవరకూ అమల్లో ఉంటుంది.

ఈ ప్రాంతంలో కొన్నాళ్ళుగా కొట్లాటలు జరుగుతున్నాయి. నిన్న కూడా విమోచన సమరసమితి వారు తదితరులు కలహించుకోగా 9 మంది గాయపడ్డారు.

జనసంఘం వారిపై దౌర్జన్యం

ముగ్గురికి తీవ్రగాయాలు

నెల్లూరు, జూలై 21

కమ్యూనిస్టులు ప్రారంభించిన హర్తాళ్‌లో పాల్గొనవలసిన దని పాపులవారికి చెప్పిన ఆంధ్ర ప్రదేశ్ జనసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జె- ఎస్- రామచంద్రమూర్తి, మరో ఇద్దరిపై దౌర్జన్యం జరపబడిన ఫలితంగా తీవ్రగాయాలతో వారు ఆసుపత్రిలో చేర్చుకోబడినారు- ఈ సందర్భంలో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు-

కేరళప్రజలు హంగేరియన్లు టిబెటన్లవంటివారుకారు

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయగలరని కేరళ యువజన కాంగ్రెసు కార్యదర్శి ప్రసంగం

విజయవాడ జూలై 21

కేరళలో ప్రజాస్వామ్య పరిరక్షణకై కాంగ్రెసువారూ, ఇతర ప్రతిపక్షాలూ సాగిస్తూన్న ఉద్యమాన్ని బలపరుస్తూ కేరళలో జోక్యం తీసుకొని కొత్తగాఎన్నికలు సత్వరం జరిపించాలని భారత ప్రభుత్వాన్నీ కాంగ్రెస్ హైకమాండునూ అభ్యర్థిస్తూ ఆదివారంనాడు జరిగిన బహిరంగ సభలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది సభకు డా॥ కొమర్రాజు అచ్చమాంబ (ఎం. పి-) అధ్యక్షత వహించారు.

విజయవాడ యువజన కాంగ్రెసు సంఘం ఆధ్వర్యాన జరిగిన యీబహిరంగ సభలో కేరళ ప్రదేశ్ యువజన కాంగ్రెసు సంఘం కార్యదర్శి ఎ. పి. జార్జికూడా ప్రసంగించారు. తనమనుగడకై ఆస్తిత్వానికై మావవుడు సవాలుగా కాంచే ప్రయత్నాన్ని దమనపాలనకు గురిచేయడమే ప్రస్తుత కేరళ సంక్షోభనకు మూలం అని జార్జి అన్నారు. ఈఉద్యమం ఒక్క కేరళ ప్రజల ప్రయోజనానికే కాదనీ దేశప్రజలందరి ప్రయోజనానికి ఉపయుక్తం అవుతుందనీ గుర్తించాలని ఆయన కోరారు.

కేరళ ప్రజలు హంగేరియన్లు, టిబెటన్లవంటి వారుకారు. వారుఒక్కుమ్మడిగా నిలిచి తమ శక్తిని ప్రదర్శించగలరు. కేరళ ప్రజలు ప్రస్తుత కమ్యూనిస్టు దమన ప్రభుత్వాన్నికూలద్రోయగలరనీ మరో ఆరు నెలల్లో కేరళలో తిరిగి ఎన్నికలు జరుగుతాయని విశ్వసిస్తున్నానని జార్జి పేర్కొన్నారు.

శ్రీమతి అచ్చమాంబ ప్రసంగిస్తూ కేరళలో కమ్యూనిస్టులదమనకాండకు గురౌతున్న సోదర దేశస్థులపట్లహృదయపూర్వక సానుభూతిని ప్రదర్శించి వారి ఉద్యమానికి మద్దతునివ్వాల్సిన అవశ్యకతను గుర్తించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

గుంటూరు, ఏలూర్లలో సమ్మెలు

కేరళ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ

హైద్రాబాద్, జూలై 21: కేరళ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ యీ వేళ గుంటూరులో 27 వేల మంది కార్మికులు సమ్మెచేసినట్లు కమ్యూనిస్టుపార్టీ ప్రదేశ్ కార్యాలయంవారు తెలియజేస్తున్నారు. ఇలాగే ఏలూరులో కూడా నేడు వర్కర్లు సమ్మె దేశారట.

గుంటూరు ఎ-వి-టి-యు-సి శాఖ పిలుపుపై అక్కడి పంచదార కంపెనీల్లో పనిచేస్తున్న 20 వేల మందీ దాదాపు సమ్మెలో పాల్గొన్నారట. వీరుకాక 1000 మంది ఇవుళ కార్మికులు, 600 మున్సిపల్ కార్మికులు, 1800 మంది రిక్షావాలాలు, 800 మూసె మిల్లులకార్మికులు 500బియ్యం మిల్లు వర్కర్లు, 3 వేల మోటారు వర్కర్లు, 700 మంది హేమలతా టెక్స్‌టైల్స్ మిల్ కార్మికులుకూడా సమ్మె దేశారని కమ్యూనిస్టు కార్యాలయం తెలుపుతున్నది. తొమ్మిది బియ్యం మిల్లుల్లోనూ శ్రీటి. జాలయ్య [ఎం-ఎల్-ఏ]కు చెందిన మిల్లు యజమానులు పనిచేయించడానికి ప్రయత్నిస్తే వర్కర్లు మూసివేయించారట.

ఏలూరునుండి తొమ్మిది సంఘాలవారు రాష్ట్రపతికి ప్రధానికి కేంద్ర జోక్యాన్ని విరసిస్తూ తంతులు పంపారట. మరో 1100 మంది కార్డులు వ్రాశారట కూడా.

గుంటూరులో 19వ తేదీన "కేరళ అమర జ్యోతి" పూర్వపు బండితోఊరేగింపు జరిగింది విజయవాడలో 21వ తేదీన వెయ్యి సైకిళ్ళతో ఊరేగింపు నిర్వహించబడింది.

భారతదేశములో గ్రుడ్డివారిసంఖ్య 20 లక్షలు

రోం, జూలై 21

"మొత్తం ప్రపంచములోని 150 లక్షలమంది గ్రుడ్డివారిలో 55 లక్షల మంది పాకిస్తాన్- కొరియాలమధ్య ఉన్నారు. అందు 20 లక్షల మంది భారతదేశంలో ఉన్నారు"అని రోంలో ఆంధ్రశాఖల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ దానవాయకే ప్రపంచఅంధసంక్షేమ కౌన్సిల్ సమావేశములో వెల్లడించారు. పోషణ సరిగా లేకపోవడమే ఆసియా పిల్లలలో అంధత్వానికి ప్రధాన కారణమన్నారు-

కూనీలుచేసినసాధువు ఉరితీత!

అహ్మదాబాద్, జూలై 21

14 కూనీలుచేసినట్లుచెప్పబడుతున్న సాధు వల్లభరాం శ్యాంబాస్ [85] అనే జునాగఢ్ జిల్లా లుంగియా గ్రామవాసిని నేటి ఉదయంసబర్మతి జైలులో ఉరితీశారు-

సాధులందరినీ హత్యచేయాలని శపథంపూని 14 గురిని ఆయనచంపినట్లు కేసులు పెట్టబడినవి- అయితే ఒక కూనీకేసునే ధృవపరిచి జునాగఢ్ సెషన్స్‌జడ్జి మరణశిక్షను విధించారు బొంబాయి హైకోర్టు ఆశీకనుభాయం చేసింది-

ఆగస్టు 1 న కాంగ్రెసు ఎం. పి.ల సమావేశం

కేరళ పరిస్థితిని చర్చించేందుకు శ్రీమతి ఇందిరాగాంధీచే ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 21

కేరళ పరిస్థితినిగురించి సమగ్రంగా చర్చించేనిమిత్తం కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఆగస్టు 1వ తేదీన కాంగ్రెసు ఎం. పి.ల సమావేశం ఏర్పాటుచేయనున్నారు. నేడు శ్రీ అన్సర్ హర్వానీ, శ్రీ ఎస్. నిజలింగప్ప లు ఆమెను కలియగా యీ విషయం వారితో ఆమె చెప్పినట్లు తెలుస్తున్నది

కేరళ సమస్యను సమీక్షించేందుకు ప్రత్యేక ఎ.ఐ-సి-సి- సమావేశం ఏర్పాటుచేయాల్సిందిగా వారు కోరి ఉన్నందున ఆమె వారితోమాట్లాడుతూ సెప్టెంబరులో తృతీయ ప్రణాళిక చర్చలకై ఎ-ఐ-సి-సి- సమావేశం జరుగనున్నందున యీలోగా మరో సమావేశం జరుపడం సాధ్యంకాదనీ కాంగ్రెసు ఎం.పి.ల సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారు.

ఈ సమావేశంలో కాంగ్రెసు కార్యదర్శి పాటిల్, మాజీఅధ్యక్షుడు శ్రీ ధేబర్ కూడా పాల్గొన్నారు కేరళలో రాజ్యాంగయంత్రాంగం ఛిన్నాభిన్నమైనదని శ్రీ ధేబర్ చర్చల సందర్భంగా ప్రసావించారట

టిబెట్‌లో భారత వ్యాపారుల ప్రవేశం

న్యూఢిల్లీ, జూలై 21

భారతవ్యాపారులువార్షికవ్యాపారం నిమిత్తం వచ్చిన టిబెట్‌లో ప్రవేశించినట్లు అధికారికంగా ప్రకటించబడింది- టిబెట్ కలతలవలనయీఏడు ఒకనెల ఆలస్యంగా ప్రవేశించారు.

దామోదరలోయ కార్పొరేషన్

దామోదరలోయ కార్పొరేషన్‌కు పార్టుటైం అధ్యక్షుడుగా కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ కార్యదర్శి శ్రీ టి- శివశంకర్‌నుభారతప్రభుత్వం నియమించినది-

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, జూలై 21

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జూలై 22 న వరంగల్ వెళ్ళి 23 సాయింత్రం తిరిగి వస్తారు. 24 న విమానంలో ఢిల్లీ వెళ్ళి 26 న తిరిగి హైదరాబాద్ చేరుతారు-

పెద్దలకు, బాలురకు

వివిధసైజులలో సిద్ధముగా ధరించుటకు పొదుపుదనమునకు వాడండి.

RAM DRESSES

రామ్ డ్రెసెస్

సేల్స్ & షోరూమ్

సుల్తాన్‌బజార్ క్రాస్, హైదరాబాద్. జిల్లాలలోను మరియు అన్ని ముఖ్య పట్టణములలో అమ్మకపు ఏజంట్లు మరియు స్టాకిస్టులు కావలెను.

—: సంప్రదించండి :—

మెసర్స్:—

ఎస్. బి. రామ్ అండ్ సన్స్,

టురాకోబజార్, సికింద్రాబాద్

(A. A.)

షికాగోవాణిజ్య సంతలో ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేస్తున్న భారతీయ చేతి వస్తువులు

యు. ఎస్. మార్కెట్లలో ఇండియా వస్తువులకు మరొక కొత్త అవకాశం

షికాగో, జూలై 21

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనంలోని భారతీయ వస్త్రాలు, ఇత్తడి సామగ్రి తదితరవస్తువులు ఈ సంతకువచ్చే వారిని మరులు గొలుపుతున్నవి భారతీయ వస్తువుల పట్ల వ్యామోహంగల మధ్య పశ్చిమ ప్రాంతాల వారి అభిరుచి ఆధారముగా ఈ వస్తువులకు ఆర్డర్లు పెరిగి పోతున్నవి.

ఈ సంతలో భారత ప్రదర్శనశాల వైశాల్యం 7000 చదరపు అడుగులు. దీన్ని భారత ప్రభుత్వం అద్దెకు తీసుకొన్నది అమెరికాలో ఇంతవరకు ఏర్పాటుచేసిన చేతి వస్తువుల ప్రదర్శనలలో ఇదే పెద్దది. అమెరికా మధ్య పశ్చిమ ప్రాంతంలో ఈ ఇండియా ప్రదర్శన జరగటం ఇదే ప్రథమం. ఈ సంతలో జపాన్ అన్నిటికంటే పెద్ద పెవిలియన్ నిర్మించింది. రెండవది ఇండియన్ పెవిలియన్. ఇంకా ఇందులో 28 దేశాల పెవిలియన్‌లు ఉన్నవి. సెయింట్ లారెన్స్ జల మార్గం గూడా షికాగోకు దిగుమతులు అభివృద్ధి పరిచే లక్ష్యంతో పదహారు రోజులపాటు ఈ సంత జరుగుతుంది.

మామూలుగా అయితే సంతచూసే వాళ్ళు అందులోని వస్తువుల్ని చూచి ఆనందిస్తారే కాని కొనటం మాత్రం జరగకపోవచ్చును. కాని ఇక్కడ దిగుమతి వ్యాపారస్తులు ప్రజల అభిరుచి గమనించి, ఇప్పుడు ఈ సంతలో తమ వస్తువులతోపాటు ఉన్న పదిహేను మంది భారతీయ వర్తకులకు ఆయా వస్తువులకు ఆర్డర్లు ఇచ్చారు ఇంకా భారతీయ శాలలో సొంతదారులు లేకుండా ప్రదర్శింపబడిన వస్తువులను గురించి కూడా భోగట్టా చేశారు. ఆ విధంగా ఇక్కడలేని యాభై మంది భారతీయ వ్యాపారస్తులను గురించి వారు తెలుసుకున్నారు.

ఇండియన్ పెవిలియన్ డైరెక్టర్, న్యూయార్కులోని భారత ప్రభుత్వ వాణిజ్య కేంద్రం అధిపతి శ్రీ ఎస్.జి. కురికోటి భారతీయ వస్తువులపట్ల ఇక్కడి వారిలో కనపడుతున్న ఆసక్తి చాల ప్రోత్సాహకరంగా ఉన్నదని ఇందుకు అనుగుణంగా వధకం నిర్ధారిస్తున్నదన్నారు. సుంకం లేకుండా నమూనా వస్తువులుగా అమోదించబడిన వాటిని ఇక్కడ అమ్మటానికి అమెరికన్ కస్టమ్సు విధానంలో సుంకం అలస్యంగా చెల్లించటానికి వీలున్నట్లయితే, జులై 18 వ తేదీ ఈ సంత ముగిసే వాటికి ఈ వస్తువులన్ని అమ్ముడు పోగలవు అన్నారాయన.

బొంబాయి వర్తకుడు గోవింద్ వాజిరానీభాయ్, ఫ్యాక్టరీలో ఒక సంవత్సరంలో తయారయ్యే మొత్తం మాలు, వారవస్త్రాలు - 12000 చేక్లు షికాగోకు ఎగుమతి చేయటానికి వాగ్దానం జరిగింది.

ఇండియన్ పెవిలియన్‌లో దాదాపు పగభాగం దేశస్వాతంత్ర్య సిద్ధి అనంతరం ఇంతవరకు జరిగిన అర్థికాభివృద్ధి గురించిన విషయాలు, అధిక ప్రపంచ వాణిజ్యం ద్వారా భవిష్యత్తులో సాధించదగు అభివృద్ధి విశేషాలను ప్రదర్శించటం జరిగిందని శ్రీ కురికోటి అన్నారు.

ఈ షికాగో సంతలోని భారతీయ శాలలో చేతివనులు ప్రేక్షకులను ముగ్ధుల్ని చేస్తుండగా ఖాస్కర్ వాయకత్వాన జరుగుతున్న నృత్య ప్రదర్శనలు మరో ప్రక్క దేశానికి కీర్తిప్రతిష్ఠలు చేకూర్చుతున్నవి. ఖాస్కర్ ఒక గొప్ప యువనర్తకుడు, ఈయన సినిమాలలో, నాటకాలలో, టెలివిజన్, ముష్టియుద్ధంలో, నృత్యంలో పేరు ప్రఖ్యాతులు గాంచినవాడు.

ఈయన వయస్సు 28 సంవత్సరాలు. నృత్యంకోసమని జాక్సింగ్ వదిలిపెట్టినట్లు ఆయన చెప్పాడు. శరీర వ్యాయామ రీత్యాచూస్తే జాక్సింగ్ వలెనే నృత్యంకూడా ప్రధానమైనదే.

పశువ్యాధులు, తెగుళ్ళ కమిటీ

వ్యవసాయ పరిశోధనా సంస్థచే పునర్నిర్మాణం

హైదరాబాద్, జులై 21

భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థచే 1959 ఏప్రిల్ మొదటి తేదీ నుండి కేంద్ర పశువ్యాధులు- తెగుళ్ల నివారక కమిటీ పునర్నిర్మాణం చేయబడింది. ఈకమిటీలో 18 మంది సభ్యులున్నారు. వారిలో శ్రీ ఏకెళ్ళశ్రీరాములు గారు ఒకరు. మూడు సంవత్సరాల టెర్మ్‌కై ఏర్పరచబడిన ఈకమిటి పాలకు రెండుమార్లు ఢిల్లీలోసమావేశమవుతుంది.

తిథి సం॥ ఆషాఢ బహుళదియ
రా 3.43 ధనిష్ఠ సా 6.6
రా వ 1—19 మొ: 2—55 వరకు
(శాలివాహన శకము: 31—4—1881)
1959 జూలై 22 బుధవారము

కర్తవ్యం

"పవిత్ర భావములను ప్రజల కందజేయుట మాత్రమే నా పని. నా భావములు వెల్లడించిన తరువాత 'పరిణామ మెట్లుండును?' అనుచింత నాకేమాత్రము లేదు."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జూలై 22

బుధవారము

తెలంగాణాలో వైద్య సౌకర్యాలు

కర్నూలు పట్టణము నందలి హాస్పిటాలులో ఈ యరోగ చికిత్సా విభాగానికి ప్రారంభోత్సవము గావించుచు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు రాష్ట్రములోని వైద్య సౌకర్యాల విస్తరణను గూర్చి ప్రస్తావించి యున్నారు. ఈ సందర్భమున వారు తెలంగాణలోని వైద్య సౌకర్యాలను గూర్చి కూడ ప్రాస్తావికముగా ముచ్చటించియున్నారు. తెలంగాణ ప్రాంతములో వైద్య సౌకర్యాల వ్యాప్తి మరియు అభివృద్ధి విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తగుశ్రద్ధ వహించు చున్నదని యీసందర్భమున ముఖ్య మంత్రిగారు చేసిన ప్రకటన గమనించదగి యున్నది. ఈ ప్రాంతమున వైద్య సౌకర్యాల యొక్క లోటును గూర్చియు, వానినిఅభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను గూర్చియు మేము బహుప రాయ్యయములు సంపాదకీయముగా ఉద్ఘాటించి యున్నాము. ముఖ్యమంత్రిగారు కర్నూలులో చేసిన ప్రసంగము మేము సంపాదకీయముగా వెల్లడి చేసిన అభిప్రాయాలను బలపరచు చున్నది.

తెలంగాణలో వైద్య సౌకర్యాలు చాల తక్కువగానున్నవి. సమయానికి వైద్యుడు లభించని గ్రామాలను యీ నాటికిని అసంఖ్యాకముగా తెలంగాణములో మనము చూపించ వచ్చును. అకస్మాత్తుగా యేమైన తీవ్రవ్యాధి సంభవించినచో, రోగినిహాస్పిటాల్ ఉన్న పట్టణానికి తీసికొని పోవుటకు యేమాత్రము అవకాశాలు లేక, ప్రాణాలు కోల్పోయినవారి నిదర్శనాలను ఎన్నింటి నైనను చూపించ వచ్చును. నిరక్షర కుక్షులైన సంచికట్టు వైద్యుల వాతబడి వైకుంఠ యాత్రకు వెళ్ళు రోగుల నిదర్శనాలు యీ నాటికిని మన తెలంగాణ గ్రామాలలో గోచరించుచున్నవి.

తాలూకా పట్టణాలలో కూడ సరియైన దవాఖానాలు లేని దిద్దర్శనాలు గోచరించుచున్నవి. అసలు జిల్లా కేంద్రాలలోని దవాఖానాలలోనే తగు సౌకర్యాలు లేవని స్వయముగా ముఖ్యమంత్రిగారే యీ సందర్భమున ఉద్ఘాటించియున్నారు. ఒకసారి మనము యీ జిల్లా కేంద్రాలలోని దవాఖానాల పరిస్థితిని పరిశీలించినచో, వీనిలో తగిన పరికరాలు లేకపోవుటయు, కావలసిన ఔషధాలు లేకపోవుటయు, తగిన సమర్థత కలిగిన నిపుణ వైద్యులు లేకపోవుటయు కనుపించుచున్నది. సర్కారీ దవాఖానాలలో చికిత్స సక్రమముగా జరుగదని, మిషన్ హాస్పిటళ్ళలోను, ప్రైవేటు వైద్యశాలలలోను చికిత్స చేయించుకొనువారి నిదర్శనాలను మనము ఎన్నింటి నైనను చూపించ వచ్చును. ఈ పరిస్థితి మిక్కిలి దుస్సహమైనది.

విద్యా సౌకర్యాలు, వైద్య సౌకర్యాలు దేశాభివృద్ధికి ముఖ్య అవశ్యకతలు. ఈ సౌకర్యాలు లోపించినప్పుడు, ఇతరమైన వనరులు యెన్ని యున్నప్పటికిని దేశాభ్యుదయమునకు ప్రయోజన కారులుగా నుండజాలవు. అందుచేత మనము వీనికి ప్రత్యేక ప్రాధాన్యము నీయవలసి యున్నది. ఇప్పటికి మన రెండవపంచవర్ష ప్రణాళికలో సగముకన్న ఎక్కువ కాలము గడచిపోయినది. మూడవ పంచవర్ష ప్రణాళికను గూర్చి సమాలోచనలు ప్రతిదినము జరుగుచున్నవి. కాని ప్రస్తుతపరిస్థితిలో తెలంగాణము వంటి వెనుకబడిన ప్రాంతమున తగిన వైద్య సౌకర్యాలు కలుగక పోవుట మన ప్రగతికి నిదర్శనము కాజాలదు. ప్రతిగ్రామానికి శిక్షణ పొందిన వైద్యుడు మరియు మంత్రసాని అనివార్యముగా లభించవలసిన అవసరము కలదు. కనీసము తాలూకాస్థాయిలోనైన సమస్త సౌకర్యాలు కలిగిన దవాఖానా యొకటి తప్పక ఉండవలసిన అవసరముకలదు. ప్రతిరెవెన్యూ సర్కిల్‌లో కొన్ని మంచి వైద్యశాలలను నెలకొల్ప వలసిన ఆవశ్యకత కలదు. ప్రభుత్వము యీ విషయమై శ్రద్ధతో ఒక ప్రణాళిక ప్రకారము పనిజేయవలసి యుండును. ప్రైవేటు వైద్యులు పల్లెపట్టులలో కొన్ని ముఖ్య కేంద్రాలయందు తమ వృత్తిని అవలంబించినచో అందువలన అసంఖ్యాక ప్రజానీకానికి అపారమైన మేలు కలుగగలదు. ప్రభుత్వము కొంత ప్రోత్సహించినచో. యీమార్గమున కొంత అభివృద్ధి జరుగగల అవకాశము కలదు. ప్రభుత్వ కృషితోపాటు మన స్థానిక స్వపరిపాలనా సంస్థలు యీ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించవలసి యుండును.

ప్రభుత్వోద్యోగుల కొరకు

తెలుగు బోధన తరగతులు

హైదరాబాదు చాదర్‌ఘాట్ ప్రభుత్వశాలుర ఉన్నత పాఠశాలలో 15 7-59 తేదీ నుంచి నడపబడుతున్నవి. ఇవి 14-11-59 తేదీవరకు నాలుగు నెలలపాటు సాగుతాయి. ప్రతితరగతిలో 40 మందికి ప్రవేశం ఇవ్వబడినది. ప్రవేశము గడువులోగాని లేక ఇంక్రిమెంటు పొందుటకుగాని లేక మరే కారణం వల్లగాని తెలుగు ప్రాంతీయ భాష హయ్యర్ లేక లోయర్ గ్రేడు పరీక్షలో ఉత్తీర్ణులవటం తప్పని సరిఅయిన ప్రభుత్వోద్యోగులకు వీటిలో ప్రవేశానికి ప్రాధాన్యం ఇవ్వబడినది.

జనవాణి దివస నిర్వహణ లక్ష్యాలు

సోషలిస్టు పార్టీ చైర్‌మన్ మండల్ నిర్వహణ

హైదరాబాద్, జులై 21

నవంబర్ 25 న తేదీన అఖిల భారత సోషలిస్టుపార్టీ జరుపనున్న జనవాణి దివస సందర్భంగా పెద్ద ప్రదర్శనలు ఏర్పాటు చేయబడగలవు. ఆరోజు ప్రధాని నెహ్రూకు డిమాండ్ల చార్టర్ అందచేయ బడగలదు.

అఖిలభారత సోషలిస్టు పార్టీ చైర్‌మెన్ భూపేంద్ర నారాయణ మండల్ పత్రికా ప్రతినిధులతో నిన్న ఉదయం మాట్లాడుతూ 1951 లో జనవాణి దివసం జరుపబడి అప్పుడు రాష్ట్రపతికి ఒక మెమొరాండం అందచేయ బడినదని, ఇప్పుడు ప్రధానికి అట్టి డిమాండ్ల పత్రమే సమర్పింపబడగలదని వివరించారు.

ఈ కోర్కెల పత్రం సమర్పింపబడిన మూడు నెలలలోగా ప్రభుత్వం అందులో ఉదహరింపబడు ఇబ్బందుల నివారింపజాలకపోయినచో తమపార్టీ ప్రజాబ్యాలెటును తీసుకొని వచ్చే సంవత్సరం ప్రజలు సహకరింప ఉద్యుక్తులయిన ప్రాంతాలలో అహింసాయుతమైన పోరాటం ప్రారంభించ బడగలదన్నారు వీరు.

డిమాండ్ల పత్రంలో ఉండబోయే అంశాల ప్రస్తావిస్తూ, ధరలు పన్నులు భూమి భాష కులాలవిషయమై ప్రభుత్వం సోషలిస్టు విధానాన్ని అనుసరించాలని బియ్యం గోధుమ మొదలగు ఆహారధాన్యాల ధర నేరు ఒక్కంటికి ఏడు ఎనమిది అణాలకు మించి ఉండరాదని దీనిలో ఉత్పత్తిదారునికి కనీసం ఆరు లేక ఏడు అణాలు దొరకాలని పంచదార ధర నేరుకు పన్నెండు అణాలకన్నా ఎక్కువ ఉండరాదని ఇందు ఉత్పత్తి వ్యయం 7½ నుండి 8 అణాలకన్నా ఎక్కువ ఉండరాదని భూపేంద్ర మండల్ సూచించారు. ఈ సోషలిస్టు నాయకుడు లాభసాటి కాని భూకమతాలపై అన్నిరకాల పన్నుల మినహాయించాలన్నారు. ప్రతిరైతు కుటుంబానికి జీవనంత భూమిని ఇవ్వాలని భూముల పునః పంపకం ఈ ప్రాతిపదికపై జరుగాలని కోరారు. పరిపాలన కోర్టులు విద్య యొక్క అన్ని దశలలో ప్రాంతీయ భాషల ప్రవేశపెట్టాలని హిందీ లేక హిందుస్థాని కేంద్ర అధికారభాష కావాలని ఎకే కేంద్రంలో తమ ప్రాంతీయభాషలలో వ్యవహారాల నడుపదలచే రాష్ట్రాలపై హిందీలోనే వ్యవహారాల జరుపాలని కేంద్రం వత్తిడిచేయరాదనివీరన్నారు.

హిందీ లేక హిందుస్థానికి తగు ప్రాధాన్యం లభించేవరకు హిందేతర రాష్ట్రాలకు కేంద్ర ఉద్యోగాల విషయమై తగు వైకిజి ఇవ్వాలని వెనుకబడ్డ వర్గాలు ఇంగ్లీషువచ్చిన ధనిక కుటుంబాల పాలిట్యం పరిపాలనాయం త్రాంగంలో పోవాలని అప్పటివరకు దిగువ వర్గాలవారికి ఉద్యోగాలలో 60 శాతం కేటాయింపు జరుగాలని ఈ రిజర్వేషన్ సమాజంలోని అన్ని వర్గాలు సమానస్థితిలోనికి వచ్చేవరకు ఉండాలని సోషలిస్టుపార్టీ చైర్‌మెన్ అన్నారు.

వ్యవసాయ వ్యవసాయేతర అదాయాల క్రమంగా సమస్థితిలోనికి తేవాలని భూపేంద్రమండల్ అన్నారు.

సహకార సేద్యం, ఆహార ధాన్యాల వ్యాపార ప్రభుత్వ నిర్వహణ

వాని లక్ష్యాల సాధించలేవని సోషలిస్టుపార్టీ చైర్మన్ ప్రకటన

హైద్రాబాద్, జులై 21

భూముల పునఃపంపకం ధరల నియంత్రణ అనే ప్రాతిపదిక అంశాలుపూర్తి చేయబడనిది సహకార వ్యవసాయం ప్రభుత్వంచే ఆహార ధాన్యాల వ్యాపార నిర్వహణ మనం ఉద్దేశించే ఫలితాల ఇవ్వవని అఖిల భారత సోషలిస్టు పార్టీ చైర్మన్ భూపేంద్ర నారాయణ మండల్ అన్నారు

"భూముల పునర్విభజన చేయనిది సహకార వ్యవసాయానికి పూనుకొన్న కొత్తగా పెక్కు ఇబ్బందులు ఏర్పడగలవు. ధరల నిర్ణయించనిది ప్రభుత్వం ధాన్య వ్యాపారాన్ని చేపట్టడం ప్రయివేటు వ్యాపారస్తుని చెప్పుల్లోకి ప్రభుత్వం కాలుపెట్టడమే అవుతుంది" అని శ్రీ నారాయణ్ అన్నారు.

ఇంతకుపరకు శ్రీకాంగ్రెస్ దేశంలో ప్రవేశపెట్టిన జమీందారీల రద్దుతదితర భూసంస్కరణలు రైతుల ఇబ్బందుల నివారించగలుగలేకపోయారు వీరు.

బాదేపల్లిఆస్పత్రి

మంత్రి శ్రీ నరసింగరావు శంకు స్థాపన

మహబూబ్‌నగర్, జులై 21

పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు బాదేపల్లిలో స్థానిక హాస్పిటల్‌కు శంకుస్థాపనోత్సవం జరిపారు.

శ్రీ నరసింగరావు తమ ప్రసంగములో గవర్నమెంటు డాక్టర్లు కనీసం కొంతకాలమయినా పల్లెలలో వైద్య సేవ చెయ్యాలన్నారు. గ్రామీణులు తమఆరోగ్యం కాపాడుకొంటూ రోగ నిరోధక చర్యలను అవగతం చేసుకోవాలని సలహాఇచ్చారు.

"ప్రజలు దయ్యాలూ, భూతాలూ వున్నవనే భ్రాంతి విడనాడాలి. క్షమాశాన ఆవశ్యకత గుర్తించాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో 7.000 ఎకరాల సాగుకు అవసరమయిన జలము తుంగభద్ర పశ్చిమ కాల్వద్వారా లభిస్తుంది విద్యుచ్ఛక్తి కూడా యిక్కడి ప్రజలకు లభిస్తుంది. ఇచటి ప్రజాక్షేమానికి అవసరమయ్యే తక్షణ చర్యలు తీసుకోబడుతాయని" హామీ యిచ్చారు. ప్రస్తుతం తెలంగాణాలో గల 900 పల్లెల్లో 800 పల్లెలకు విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతూ వుందని తెలిపారు. పల్లెప్రజలు సహకరించి ముందుకువచ్చే పక్షంలో యీ వచ్చే సంవత్సరములో పాఠశాలల నిర్మాణానికి 1 కోటి రూపాయలు ఖర్చు పెట్టబడుతుందన్నారు. అధికార వర్గం చిత్తశుద్ధి గలిగి శాము సేవచేసినట్టయితే రామరాజ్యం కనుచూపు మేరలోనే వుందన్నారు. శ్రీ జనార్దనరెడ్డి ఎం.ఎల్.ఎ అధ్యక్షతన జరిగిన యీ సభలో శ్రీ కె. కొత్త కేశవులు [వైర్లెస్] స్వాగత వత్రం సమర్పించారు పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రికి.

.....

సూరత్‌లో అధిక వర్షాలు

ఇల్లుకూలి [illegible] మృతి

[illegible] జులై 21

ఇక్కడికి [illegible] మీటరులోగల జిల్లా మోరాలో ఒక ఇల్లు కూలిపడుట తల్లి ఒక స్త్రీ చితికి చనిపోయినది. సూరత్ జిల్లాలోని పలు ప్రదేశాలలో జిల్లా కేంద్రాన్ని కలుపుకొని గడచిన రెండురోజులుగా భారీ వర్షాలు పడినవి.

అక్టోబరునుండి ఆంధ్రలో కొత్త మున్సిపల్ కౌన్సిళ్లు

సెప్టెంబరాఖరుకు మున్సిపల్ ఎన్నికలు ముగియాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జులై 21

ఆంధ్ర ప్రాంతంలో మున్సిపల్ కౌన్సిళ్ళ గడువును యీ యేడాది అక్టోబరు 1 దాటి పొడిగించరాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు, విజయవాడ మున్సిపాల్టీల్లో తప్ప మిగిలిన అన్నిచోట్ల మున్సిపల్ ఎన్నికలు సెప్టెంబరాఖరుకు జరిగి అక్టోబరు 1 కి కొత్త కౌన్సిళ్ళు ఏర్పడుతాయి.

కొవ్వాళ్ళపూడి గుంటూరు, విజయవాడల్లో మున్సిపాల్టీలు రద్దు చేయబడిన కారణాన వాటికి ఎన్నికలు గత యేడాదిలోనే జరిగాయి. తెనాలి మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయి.

మొత్తం ఆంధ్ర ప్రాంతంలో 82 మున్సిపాల్టీలు ఉన్నాయి.

అయితే వీటిలో 29 మున్సిపాల్టీల ఎన్నికలు జులై 1 నాటికి ముగియాల్సింది. కాని వాటి గడువు అక్టోబరు 1 వరకు పొడిగించడం జరిగింది.

ప్రోడీకృత జిల్లా మున్సిపాల్టీల బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చట్టం కావించబడిన విమ్మట ఏకగ్రీవంగా తెలంగాణలోను, ఆంధ్రలోను ఒకేసారి మున్సిపల్ ఎన్నికలు జరిపించేందుకుగాని ఆంధ్రలో మున్సిపాల్టీల గడువు అక్టోబరు 1 నుండి తిరిగి పెంచాలని ఒక ప్రతిపాదన ఉంది. కాని ప్రోడీకృత చట్టం ప్రకారం ఎన్నికలు జరుపాలంటే 1961 జులైలోగా సాధ్యం కాదని భావించబడింది. అంతవరకూ మున్సిపల్ కౌన్సిళ్ల గడువును పెంచడం మంచిదికాదని ప్రభుత్వానికి తోచింది. అందువల్ల సెప్టెంబరాఖరుకు ఆంధ్రలో మున్సిపల్ ఎన్నికలు పూర్తి కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రోడీకృత జిల్లా మున్సిపాల్టీల బిల్లు ప్రకారం మున్సిపాల్టీల గడువు బదేళ్లు కావించబడాలని తలపెట్టబడింది. ప్రస్తుతం యీ గడువు మూడేళ్ళు మాత్రమే. ఈబిల్లు ప్రస్తుతం ఉభయ శాసనసభల సంయుక్త సెలెక్టు కమిటీ పరిశీలనలో ఉంది.

.....

సహకారశాఖమంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ యొక్క జులై 23-25 తేదీల విజయవాడ, చీరాలల పర్యటన కార్యక్రమం రద్దుపరచబడినది.

ఏడాదికి 750 ప్రయాణీకుల బోగీల తయారీ

త్వరలోనే పెరంబూరు కర్మాగారంలో

మధురై, జులై 21

పెరంబూర్‌లోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో త్వరలోనే యేడాదికి 750 ప్రయాణీకుల బోగీలు తయారు కాగలవని రైల్వేల శాఖ డిప్యూటీ మంత్రి షానవాజ్ ఖాన్ ఇక్కడ చెప్పారు.

ప్రస్తుతం యీఫ్యాక్టరీలో యేడాదికి 350 బోగీలుమాత్రమే తయారవుతున్నాయి-

ఈరకంగా బోగీల ఉత్పత్తి అధికమైతే రైల్వేల్లో బోగీల కొరత వల్ల ఏర్పడుతున్న రద్దీని తగ్గించే అవకాశం ఎంతైనా ఉందని షానవాజ్ ఖాన్ అన్నారు.

యు. ఎస్.వాణిజ్య ప్రతినిధి వర్గం

ఆగస్టు 12, 13లలో విజయవాడ గుంటూరుల సందర్శన

విజయవాడ, జులై 21

యు ఎస్. వాణిజ్య శాఖ మేనేజర్ ఎడ్విన్ సి.కింగ్ లీ నాయకత్వంలో యునైటెడ్ స్టేట్సు నుండి ఆరుగురు సభ్యుల వాణిజ్య ప్రతినిధివర్గం విజయవాడకు ఆగస్టు 12వ తేదీన వచ్చి గుంటూరుకు ఆగస్టు 13వ తేదీన వెళ్లగలదు. ఈప్రతినిధివర్గం ఉభయదేశాల మధ్యవాణిజ్యఅవకాశాలు పెంపుదలకై ఇక్కడివాణిజ్యవేత్తల్తో సంప్రదిస్తుంది- పెట్టుబడి ఎగుమతిదిగుమతిశమష్టిగా పరిశ్రమలస్థాపనమున్నగు అంశాలగూడా విచారించగలదు. ఈ యు. ఎస్. టీములో కెన్నెత్ బి. బిర్నెజాన్ పుష్కిరాయ్‌డన్, సి.జి.రిక్, హెచ్.రాబర్ట్ హాబ్బార్డు, హోవార్డు ఎన్‌నట్ కలరు.

.....

ఆంధ్రప్రదేశ్ చేనేత సలహాబోర్డు

హైదరాబాద్, జులై 21

ఆంధ్రప్రదేశ్ చేనేతసలహామండలిలో ఖాళీ అయిన శ్రీ పి. ఉ గూడా స్థానములో శ్రీ పంతం పాపయ్య [కార్యదర్శి చేనేత సహకార సంఘం పెద పెండ్యాల]ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సభ్యునిగా నియమించినది. శ్రీ పంతం పాపయ్య చిన్నతనము నుండి కులవృత్తిలో తండ్రికి తోడుగ పనిచేయుచు, పోలావరం వెళ్ళి రాత్రి వేళలలో విద్యనభ్యసించుచు, 1938 నుండి 1942 వరకు స్వాతంత్ర్య పోరాటములో పాల్గొన్నారు.

[4 పేజి చూడుడు]

ఇరాక్‌లో కమ్యూనిస్టుల తిరుగు బాటు

ఇంకాకిర్కుక్ ప్రాంతంలో కల్లోలాలు సాగుతూనే ఉన్నాయని వార్తలు

కెయిరో, జులై 21

ఉత్తర ఇరాక్‌లోని నూనె గనుల కేంద్రం కిర్కుక్ ప్రాంతంలో ఇంకా పోరాటాలు సాగుతూ వేడెక్కుతున్నట్లు నేడు మరికొన్ని వార్తలందాయి. ఆ ప్రాంతంలోని కుర్దిష్ సైనిక దళాల విప్లవం వల్ల గత వారమంతా కల్లోలాలుచెలరేగిన సంగతి పాఠకులెరిగినదే.

ఇరాక్‌లో కల్లోలాన్ని విస్తరింపజేయడానికి కమ్యూనిస్టులు పన్నిన పన్నాగమే యీవిప్లవం అని కెయిరో పత్రికలు వ్రాస్తున్నాయి. ఇరాక్ విమాన దళానికి చెందిన విమానాలు కిర్కుక్ ప్రాంతంమీద బాంబుల వర్షం కూడా కురిపిస్తున్నట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ తెలియజేస్తున్నది. విప్లవ ప్రాంతానికి ఇరాక్ ప్రభుత్వం సైనిక దళాల్ని పంపించింది కూడా.

కమ్యూనిస్టులు యీ విప్లవ ప్రాంతములో ఒక సైనికాధికారిని చంపి ఆతని మృతదేహాన్ని వీధులలోంచి లాగుకుంటూ తీసుకుపోయారట. కమ్యూనిస్టుల నాయకత్వాన విప్లవదళాలు కిర్కుక్ పోలీసు స్టేషన్‌ను స్వాధీనం చేసుకొని అక్కడి ఆయుధాగారాన్ని కొల్లగొట్టినట్లుతెలుస్తున్నది.

గతవారంలో ఇరాక్ విప్లవ ప్రథమ వార్షికోత్సవం జరిగిన సందర్భంగా ఉత్తర ఇరాక్‌లో కల్లోలం ప్రారంభించబడింది. చనిపోయినవారి సంఖ్య వెయ్యివరకూ ఉంటుందని అనధికార వర్గాలు చెబుతున్నాయి. కాని అధికార వర్గాలు యీ సంఖ్య 60 కి మించదన్నట్లు పేర్కొంటున్నాయి.

కిర్కుక్‌కు పశ్చిమాన అనాహ్ అను చోట కూడా గత రాత్రి కమ్యూనిస్టులతో ఇరాక్ దళాలు తలపడవలసివచ్చినట్లు తాజావార్త అందింది.

"కమ్యూనిస్టులతో పోరాడి తమ స్వాతంత్ర్యాన్ని నిలుపుకొనే నిమిత్తం కిర్కుక్‌లోని సోదర ఇరాకీయులకు అన్ని విధాలా సాయపడడానికి త్వరపడండి" అని నిన్న రేడియో ద్వారా ఇరాక్ ప్రజలకు విజ్ఞప్తి చేయబడింది.

ఒక మాజీ ఇరాక్ రాయబారి ఫయక్ ఎల్‌సమోరాయ్ విలేఖరులతో మాట్లాడుతూ 'ఇరాక్‌లోని జాతీయవాదులపై కమ్యూనిస్టులు విప్లవం తున్నారు; ఏం జరుగుతుందో చెప్పజాలం' అని తెలిపాడు.

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినందున గురువారమునాడు జరుగవలసిఉన్న ప్రజాన్యాయస్థానాల వార్షికోత్సవాలన్నీ రద్దు కావించబడినట్లు బగ్దాద్ రేడియో ప్రకటించింది

ఇటీవలి మోసుల్ తిరుగుబాటులో పాల్గొన్న నేరంపై ఇరాక్ ప్రజాన్యాయస్థానంలో యిప్పుడు 21 మంది సైనికాధికారులు విచారింప బడుతున్నారు.

స్థానిక సంస్థల నిర్వహణాధికారుల సమావేశం

త్రిమాణాల నిర్వహణనుగూర్చి చర్చించుటకు

న్యూఢిల్లీ, జులై 21

1959 జులై 26, 27 తేదీలలో మద్రాసులో దక్షిణ మండలంలోని కార్పొరేషనులు, పురపాలక సంఘాలు, జిల్లాబోర్డుల నిర్వహణాధికారులు, రెండురోజులపాటు సమావేశాలు జరుపుతారు. ఈ సమావేశాలలో భారత ప్రమాణీకరణ సంస్థ నిర్ణయించిన ప్రమాణాల నిర్వహణ గురించి వైచర్చ జరుగుతుంది.

స్థానిక సంస్థలకి యిది చాలా ముఖ్యమైన విషయం. కొనుగోళ్ళలోనూ, అభివృద్ధి కార్యక్రమాల్లోను ఉపయోగించే వివిధ వస్తువులపై భారత ప్రమాణాల్ని విధిస్తారు. ఈ చర్చలు నిర్వహణాధికారులకెంతో ఉపయోగిస్తాయి. వారి వరస్వరాభిప్రాయాలు తెలుస్తాయి.

సమావేశానికి మద్రాసు ప్రభుత్వ ఆర్థిక మంత్రి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ సమావేశం యింకా చిన్న తరహా పరిశ్రమల్లో వస్తువుల ప్రమాణాలకి సంబంధించిన విషయాల్ని గూడా చర్చిస్తారు.

.....

కొప్పదండిలో 11వ తరగతి ప్రారంభోత్సవం

కరీంనగర్, జులై 21

దెబ్బది సంవత్సరాల క్రితం ఒక ఉపాధ్యాయునితో ప్రారంభింపబడిన కొప్పదండి మాధ్యమికోన్నత పాఠశాలలో పదకొండవ తరగతికి జిల్లా విద్యాశాఖాధికారి, విజాంయార్ ఖాన్ ప్రారంభోత్సవం చేశారు. జిల్లావిద్యాశాఖాధికారిణి శ్రీమతి విన్నీ థామస్ అధ్యక్షత వహించారు. ప్లానింగ్ ఆఫీసర్ ప్రసంగిస్తూ ప్రతి చిన్న విషయానికి ప్రారంభోత్సవాలు చేయడం, శంకుస్థాపన మహోత్సవాలు జరపడం యీనాడు ముమ్మరంగా సాగుతున్నాయి ఇవి అంతహర్షదాయకమైనవికావు. మనకీనాడు కావలసింది కార్యానురక్తి, అకుంఠితదీక్ష అని అన్నారు.

సాయంత్రం విద్యాకమిటీ వారు బీదలకు అన్నదానం చేశారు. చలనచిత్రాలు ప్రదర్శింపబడ్డాయి.

కోహినూర్ గ్లాసుఫ్యాక్టరీ కార్మిక వివాద పరిష్కారం

డి.ఏ లో రు. 3 హెచ్చింపు, ప్రావిడెంట్ ఫండ్ స్కీము అమలు, ఏటా 30 మంది కార్మికులకు పర్మినెన్సీ

హైద్రాబాద్, జులై 21

ఎనమిది రోజుల క్రితం ప్రారంభించిన సమ్మెకాయింపు సత్యాగ్రహాన్ని కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ కార్మికులు నిన్నటిదినం విరమించుకొన్నారు. ఈ ఫ్యాక్టరీ యజమానులు తమడిమాండ్ల అంగీకరించినందుకు ప్రారంభించిన ఈ సత్యాగ్రహం ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ రామమూర్తి జోక్యంవల్ల విజయవంతంగా ముగిసి ఆశయాన్ని సాధించుకొన్నది-

యజమానులు కార్మికులమధ్య కుదిరిన ఒప్పందాన్ని పురస్కరించుకొని ఈ ఫ్యాక్టరీ యొక్క శాశ్వత కార్మికులకు కరువుభత్యంలో రు- 3 రోజువారీ శాశ్వాలిక కార్మికులకు ఇచ్చే కూలీలో ఒక అణా హెచ్చింపు జరుగుతుంది. శాశ్వత కార్మికులకు ఏడాదికి నెలసరి ప్రాతిపదిక వేతనం లోనస్ ఇవ్వబడుతుంది 60 సంవత్సరాల వయస్సు వచ్చి రిటైరయిన కార్మికులకు వారి సర్వీసును బట్టి ఏడాదికి 15 రోజుల ప్రాతిపదిక వేతనం గ్రాట్య

రేడియో కార్యక్రమాలు

హైదరాబాద్-ఎ

405-4 మీ (740 కిలోసై)

గురువారం, జూలై 23

ఉ॥6-30 సుప్రభాతం [ఎ.కి], 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తి గీతం ఆని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ, 8-00 అం వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీ సంసార్ [ఉర్దూ] 1-30 కమర్ జహాన్: ఘజల్ 1-50 తె-వా, 2 00 శాస్త్రీయ సంగీత్ [కి], 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు [విజయవాడనుండి రిలే] 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాఠీ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 స్త్రీయకవితా పఠనం: (ఉర్దూ) 7-30 తన స్వంతమైనట్లు: రోడ్డుమీద ప్రసంగం 7-40 విరామసంగీతం [కి], 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియోన్యూస్ రీల్ 8-40 విరామ సంగీతం [కి], 8-45 సుగమ్ సంగీత్: ఆంధ్రాని మాత్యూనా 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆఖ్రి భారత నాటక కార్యక్రమము 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 ఐ. భువనేశ్వరి 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీత్ [కి], 2-20 ఐ. భువనేశ్వరి 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 లలిత సంగీత్: ఎస్. త్రిపురసుందరి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై]

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిగీతం, 7-00 తె వా, 7-15 పిల్లలకు రాధాసు: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే] 1-00 సంధ్యా వందనం శ్రీనివాసరావు [ఎ కి], 1-30 సంధ్యాముఖర్జీ [కి], 1-50 తె- వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 శ్రోతలు కోరిన పాటలు 3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 తన స్వంతమైనట్లు: రోడ్డుమీద ప్రసంగము [హైదరాబాద్ నుండి రిలే], 7-40 విరామసంగీతం 7-45 రాగం, తానం, పల్లవి ఎ.నారాయణ అయ్యర్: గోటువాద్యం [మద్రాస్ నుండి రిలే] 8-30 రేడియో న్యూస్ రీల్ 8 40 పిల్లలకు రాధాసు: నాదస్వరం 9-00 అం-వా, 9.15 ఫిల్ము సంగీతం [కి], 9 30 అఖిలభారత నాటక కార్యక్రమము, గ్రామస్థ సంగీత రూపకము [హైదరాబాద్ నుండి రిలే] 10 30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

కూరగాయల ధరలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్, ఫోన్ 4412.

హైదరాబాద్, జులై 21

పల్లా ఒక్కంటికి	1950	శేష్టు
దొండ్రుబియ్యం	69.0-0	64-0-0
నెంబర్లు కొ॥	65-0-0	67-8-0
సాంబట్టు సా॥	74-0-0	75-0-0
కొత్తసాంబార్లు	68.0-0	78-8-0
నూకలు	88-0-0	46-0-0
వరంగల్ సాం॥ సా॥	75-0-0	78-0-0
కందులు పెద్దవి కొ॥	60-0-0	64-0-0
కందులు చిన్నవి కొ॥	50-0-0	58-0-0
నువులు	55-0-0	58-0-0
సెనగలు కొ॥	45-0-0	46.8-0
బెల్లం	64-0-0	70-0-0
పెసర్లు కొ॥	55-0-0	64 0-0
బెల్లతొన్నలు	44-0-0	47-8-0
పచ్చతొన్నలు	40-0-0	42-0-0
మిరపకాయలు	190-0-0	280-0-0
పసుపు	78-0-0	90-0-0
వుల్లిగడ్డ కొ॥	14-0-0	20-0-0
చింతపండు కొ॥	120-0-0	150-0-0
నల్లవుల్లిపాయలు		40-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
పెద్ద కందిపప్పు	90-0-0	92-0-0
చిన్న కందిపప్పు	78-0-0	86-0-0
పెసరపప్పు	57-0-0	58-0-0
పెసరపప్పు	82-0-0	90-0-0
మినుపపప్పు	72-0-0	78-0-0
లంకపిండి	67-0-0	69-0-0
ఆముదాలు	65-0-0	
యెర్రనువ్వులు	90-0-0	94-0-0
12 శేర్ల మణుగు		
అల్లం	17-0-0	18-0-0
యెల్లిగడ్డ	8.0-0	9.0-0
పల్కునూనె	18-1-0	18-2-0
అలగడ్డలు	7-0-0	7-8-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

విశ్వకిరణాలను గూర్చి అమూల్య సమాచారం

సన్‌స్లైన్ రాకెట్ ద్వారా వెల్లడి

వాషింగ్టన్, జులై 21

సౌరగోళంలో జరిగే ప్రేలుళ్ళ పరిశీలనకోసమై అమెరికా ప్రయోగించిన రెండు అంచెల రాకెట్ ద్వారా "విశ్వకిరణాల [కాస్మిక్ కిరణాలు] కు సంబంధించి విలువైన సమాచారం" అందినట్లు వాకాదళం వెల్లడించింది.

కొత్త సౌర ప్రేలుళ్ళ పరిశీలనా కార్యక్రమం [సన్‌స్పేస్ ప్రాజెక్టు] పరంగా ఆర్గ్వాలో [కాలిఫోర్నియా] నుంచి ప్రేల్చిన రెండుఅంచెల రాకెట్, రెండవ అంచె నైక్-ఆస్ప్ రాకెటు ప్రేలనందున అనుకున్నఎత్తుకు చేరలేకపోయిందనీ, అయితే అందులోని "నూతన శాస్త్ర పరికరాలు చక్కగా పనిచేసినవ"నీ నేవల్ రిసెర్చి లేబరేటరీ ప్రకటించింది.

"సెంటిలేషన్ డిటెక్టర్లు చక్కగా పనిచేసినవి. విశ్వ కిరణాలను గురించి మంచి సమాచారం లభించింది" అని ఆ ప్రకటనలో పేర్కొనబడింది. సన్‌స్పేస్ ప్రాజెక్టు పరంగా ప్రయోగించే 12 రాకెట్లలో ఇది తొలి రాకెటు. బ్యాక్‌గ్రౌండ్ సమాచారం సేకరించటానికీ, రాకెటు నిష్టమును పరీక్షించటానికి నిర్దేశింపబడిన చెప్పు రాకెటు ఇది, అని వాకాదళం చెప్పింది.

మంత్రాలయం

గ్రామ పంచాయతీ

కర్నూలు, జులై 21

కర్నూలుజిల్లా ఆదోని తాలూకా మంత్రాలయ గ్రామానికి నూతన పంచాయతీ అధ్యక్షులుగా యం.జి. శర్మను, ఉపాధ్యక్షులుగా వి.అయ్యపు చారిని, స్త్రీ సభ్యురాలుగా శ్రీ గంగమ్మను యింకా 5 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

శ్రీశైలం దేవస్థానం

విజయవాడ, జులై 21

భారతాధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ శ్రీశైలం దేవాలయాన్ని దర్శించి అక్కడ తిరుపతి దేవస్థానం వారు నిర్మించే ధర్మశాలకు ఆగస్టు 10 వ తేదిన శంకుస్థాపనను చేస్తారు.

ఇండియాలో అణుశక్తి పరిశోధనలు

15 టన్నుల హెవీవాటర్ సరఫరాకు ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 21

భారతఅణుశక్తి కమిషన్ పరిశోధనల ఉపయోగార్థం, అమెరికా అణుశక్తి కమిషన్ 15 టన్నుల భారజలాన్ని [హెవీవాటర్] అప్పుగా ఇచ్చేటందుకు జరిగిన ఒక ఒప్పందంపై వాషింగ్టన్‌లో సంతకాలు చేశారు. అమెరికా ప్రభుత్వం ఇలాంటి ఒప్పందంపై సంతకం చేయటానికిదే తొలిసారి.

అణుశక్తి శాంతియుత ప్రయోజనాలను గురించి పరిశోధనలు జరిపే ఇటాంబే అణుశక్తి రియాక్టరులో ఈ భారజలాన్ని ఉపయోగిస్తారు. అణు రియాక్టరులో ఉష్ణాన్ని తగ్గించేటందుకు భారజలం బ్రహ్మాండంగా పనిచేస్తుంది.

ఏ విదేశీ ప్రభుత్వానికయినా అమెరికా అణుశక్తి కమిషన్ భారజలాన్ని అప్పుగా ఇంతకుముందెన్నడూ ఇచ్చి యుండలేదు. అమెరికాలోగానీ లేదా విదేశాలలోగానీ వైద్య విషయాలు, పాటవ పరీక్షలను గురించి పరిశోధనలు జరిపే రియాక్టర్ల వినియోగార్థం భారజలాన్ని అమ్ముతామనీ లేదా అప్పుగా వైనా ఇస్తామనీ అణుశక్తి కమిషన్ 1958 ఆగస్టు 15వ తేదీని ఒక ప్రకటన చేసింది.

అణుశక్తిని శాంతియుత కార్యాలకు వినియోగించుకోవడంలో ఇండియా అనుసరిస్తున్న కార్యక్రమానికి అమెరికా గత అయిదు సంవత్సరాల నుంచి సహాయపడుతున్నది.

బొంబాయిలో ఉన్న పరమాణుశక్తి కార్యాలయానికి అమెరికా తన అణుశక్తి శాలూకు అనేక పత్రాలను 1956జనవరిలో బహుమానమిచ్చింది.

అమెరికా సాంకేతిక సహకార కార్యాలయం పనుపున ఇంతవరకు 21 మంది భారత అణుశక్తి శాస్త్రజ్ఞులు అమెరికాలో ఉన్నత శిక్షణ పొంది వచ్చారు. ఈ సంవత్సరం మరొక 14 మంది ఇందుకోసం అమెరికా వెళ్ళనున్నారు. వీరితో కలిపి, ఈ కార్యక్రమం క్రింద అమెరికా సాంకేతిక సహకార కార్యాలయం వారు 11 లక్షల రూపాయిలు [2336111 డాలర్లు] ఖర్చు చేశారన్నమాట.

వ్యవసాయ, శాస్త్రీయ, వైద్యపరిశోధనలు జరుపుతున్న మూడు భారత పరిశోధనాలయాలకు అమెరికా సాంకేతిక సహకార కార్యాలయంవారు రేడియో ఐసోటోపులు, సేవర్ సాధన సామగ్రులు [illegible]య.

మద్రాసులో ఎగుమతుల పెంపుదల కృషి

వాణిజ్యమండళ్ళ ప్రతినిధులతో శ్రీ ఇల్నానీ చర్చలు

మద్రాసు, జులై 21

కేంద్రవాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ జాయింటు కార్యదర్శి, ఎగుమతుల పెంపుదలశాఖ డైరెక్టరూఐన శ్రీ కె-ఆర్-ఎఫ్-ఇల్నానీ ఇక్కడ ఉన్న అయిదురోజులలోనూ హిందూస్థాన్ వాణిజ్యమండలి, ఆంధ్రవాణిజ్య మండలి, దక్షిణభారత వాణిజ్య మండళ్ల ప్రతినిధులనూ, ఎగుమతివ్యాపారులనూ, ఎగుమతి వ్యాపారసంస్థల ప్రతినిధులనూ కలుసుకొని ఎగుమతుల పెంపుదలను గురించీ, దేశఆర్థిక వ్యవస్థనూ, పరిశ్రమలనూ పటిష్ఠం చేయడానికీ, ఎగుమతులను ఎక్కువ చేయవలసిన అవసరాన్ని గురించీ చర్చించారు.

దక్షిణ ప్రాంతంలో ఎగుమతుల శక్తి ఎక్కువగాఉన్నదనీ ఉదాహరణకు ముఖ్యంగా జీడిగింజలు, సుగంధద్రవ్యాలు, టెక్సుటైల్స్, మెంగనీసు, ముడిఖనిజం, నూనెలు, నూనెగింజలు, పొగాకు, తోళ్ళు, చర్మాలు, చేతితయారీ వస్తువులు, చేనేత వస్త్రాలకు విదేశాలలో హెచ్చుగిరాకీ ఉన్నదనీ విదేశాలలో మార్కెటింగ్ సౌకర్యాల పట్ల, ఎగుమతుల పెంపుదలపట్ల వాణిజ్య మండళ్ళు ఎక్కువ శ్రద్ధ వహించాలనీ శ్రీ ఇల్నానీ ఆశ్యర్థించారు. ఈ సందర్భంలో భారతప్రభుత్వం కల్పించినసౌకర్యాలను వాణిజ్యవర్గాలవారు వినియోగించుకోవచ్చుననీ, మద్రాసు కొచ్చిన్ తదితర రేవులలోని ఎగుమతి వ్యాపారసంస్థలనూ, కలకత్తాలోని వాణిజ్యసమాచార డైరెక్టర్ జనరల్ కార్యాలయం, విదేశాలలోని వాణిజ్య సంస్థలు, రాయబార కార్యాలయాలనూ వినియోగించు కోవచ్చుననీ ఆయన అన్నారు. సింహళానికి పంపే సరుకులను మద్రాసు రేవులోనే కస్టమ్సు అధికారులు పరీక్షించాలని ఒక వాణిజ్యమండలి చేసిన సూచననుగురించి ప్రస్తావిస్తూ దానిని పరిశీలిస్తామనీ పిప్పింగుకేవుల విషయంలో రవాణా కేవులవిచారణసంఘం నెలకొల్పబడిందనీ ఆయనచెప్పారు. వివిధరకాల సరుకుల ఎగుమతిని గురించి చెపుతూ మన సంప్రదాయసిద్ధమయిన సరుకుల ఎగుమతి అనేకకారణాలవల్ల అంతప్రోత్సాహకరంగా లేదనీ, ఇతర సరుకుల ఎగుమతి ప్రోత్సాహకరంగా ఉందనీ, విదేశమార్కెట్లను పరిశీలించి కొత్త సరుకులను ఎగుమతి చేసి మన ఆర్థిక వ్యవస్థను పటిష్ఠము చేయవచ్చుననీ ఆయన చెప్పారు. శ్రీ ఇల్నానీ నగరములో ఉండగా గిండీలోని పరిశ్రమల వాడనూ, ప్రముఖపారిశ్రామిక సంస్థనూ సందర్శించారు.

ఉపఎన్నికలలో గుర్తింపు ఓటింగ్ పద్ధతి అమలు

1957 తరువాత జరిగిన ఉప ఎన్నికల సమీక్ష

న్యూఢిల్లీ, జులై 21

గత జనరల్ ఎన్నికల అనంతరము జరిగిన ఉపఎన్నికలలో ప్రతీపదిలోనూ పదింట గుర్తింపు పద్ధతిలో ఓటింగు జరిగింది ఈ పద్ధతి క్రింద ప్రతీ ఓటరూ తాను ఎవరికి ఓటు యివ్వదలచుకున్నాడో బ్యాలట్ పత్రంపై గుర్తు పెట్టడం ద్వారా తెలియజేస్తారు.

మొత్తంమీద ఎలక్షను కమిషను 84 ఉప ఎన్నికలు నిర్వహించింది. వాటిలో లోక్‌సభలో స్థానాలు భర్తీ చేయడానికి పదీ, శాసన సభలలో స్థానాలు భర్తీ చేయడానికి 74 ఎన్నికలు జరిగాయి. 61 నియోజక వర్గాలలో గుర్తింపు పద్ధతి క్రింద ఎన్నికలు జరిగాయి. వాటిలో లోక్‌సభ నియోజకవర్గాలు అయిదు, రాష్ట్ర శాసన సభల నియోజక వర్గాలు 56.

లోక్‌సభలోనూ, రాష్ట్ర శాసన సభలలోనూ అయిన ఖాళీలలో 40 శాతం సభ్యులు మరణించడం కారణముగా సంభవించాయి. లోక్ సభలో 7 స్థానాలకూ, రాష్ట్రశాసనసభలలో 26 స్థానాలకు యిరువురల్లే ఎన్నికలు జరిగాయి. లోక్ సభకు జరిగిన ఒక ఎన్నిక రాష్ట్ర శాసన సభలకు జరిగిన 18 ఎన్నికలూ తెల్లనేరవని ప్రకటించారు. సభ్యులు రాజీనామాలివ్వడం కారణంగా 18 స్థానాలు ఖాళీ అయ్యాయి. వీటిలో రెండు స్థానాలు లోక్‌సభవి

రాష్ట్రాలవారీగా, పార్లమెంటుకు జరిగిన ఎన్నికల వివరాలివి:-

బీహారు - 2, బొంబాయి - 2, ఉత్తర ప్రదేశ్ - 2, మధ్యప్రదేశ్ -1, మద్రాసు, 1, పంజాబు - 1, పశ్చిమ బెంగాలు - 1.

శాసన సభలకు జరిగిన ఉపఎన్నికల వివరాలివి:-

ఆంధ్రప్రదేశ్ - 10, అస్సాం - 5 బీహారు - 9, బొంబాయి - 11, కేరళ - 1, మధ్యప్రదేశ్ - 5, మద్రాసు - 4, మైసూరు - 5, ఒరిస్సా - 5 పంజాబు - 3, రాజస్థాన్ - 3, ఉత్తర ప్రదేశ్ - 9, పశ్చిమ బెంగాలు- 4.

రాష్ట్రహౌసింగ్ బోర్డులో మునిసిపాలిటీలకు ప్రాతినిధ్యం

ఇవ్వబడవలెనని ప్రభుత్వానికి సికింద్రాబాద్ కార్పొరేషన్ అభ్యర్థన

సికింద్రాబాద్, జులై 21

1959 సెప్టెంబరు 1వ తేదీన ఏర్పరచబడనున్న ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డులో మునిసిపాలిటీలకు తగు ప్రాధాన్యాన్ని ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ జనరల్ బాడీ కోరినది. ఈబోర్డు నిర్మాణంతో హైదరాబాదు నగరానికి గల నీటి ఇంప్రూవ్‌మెంట్ బోర్డు సికింద్రాబాద్ కుగల చౌక్ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు రద్దవుతవి. ఏర్పరచబడే క్రొత్తవ్యవస్థలో ఈరెండు బోర్డులకు తగు ప్రాతినిధ్యం ఇవ్వబడుతుంది.

సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పరచబడనున్న రాష్ట్ర హౌసింగ్ బోర్డులో తాను సూచించే ఇద్దరు ప్రతినిధుల చేర్చుకోవాలని కోరినది.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె విరమణ

న్యూఢిల్లీ, జులై 21

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా తదితర కేంద్రాలలోగల నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకుపనివారలు నెలరోజుల నుండి సాగిస్తున్న సమ్మె విరమింపబడింది. యజమానులు ఉద్యోగుల మధ్య వివాదాంశాలపై ఒప్పందంకుదిరింది

క్షమదాన వారం

[స్వ-వి]

మహబూబ్‌నగరం, జులై 21

క్షమదాన వారం సందర్భముగా మహబూబ్‌నగరంజిల్లాలో చేరిన శాటిపత్తి గ్రామంనుండి దివిటిపల్లె గ్రామం వరకు నిర్మింపబడు రోడ్డునకు శ్రీ బి. వెంకటరత్నము [జిల్లా కలెక్టరు] చే ప్రారంభోత్సవము గావింపబడినది

ఆంధ్ర యువతీమండలి నిర్వహించే వర్కింగ్ వుమన్ హాస్టల్ ఆగస్టు 1వ తేదీనుండి పనిచేయగలదని, అందు చేరదలచువారు మండలికి తెలుపుకోవాలని గౌరవ కార్యదర్శిని శ్రీమతి ఎ శ్యామలాదేవి తెలుపుతున్నారు.

తిరిగి సరిహద్దుల్లో పాకిస్తానీ సాయుధ దళాలు కాల్పులు

షిల్లాంగ్, జులై 21

పాకిస్తాన్ సాయుధదళాలు మాసింపురా, గమాయిర్తుల, ఫోలాపేటా రిజర్వు అడవులలో నిర్మించబడిన కందకాల్లో వుండి భారీయెత్తున మిషన్ గన్లు రైఫుల్స్‌తో, ఇండియాహద్దుల్లో వున్న తిలంగాంవ్, భాల్టాపారా, రాజ్‌పారా, కోరేగోరా, లాల్పానీ గ్రామాలపై ఎడతెరిపి లేకుండా కాల్పులు సాగించినట్టు అధికారవార్త వచ్చింది.

ఈ అర్థం బర్థంలేని కాల్పులవల్ల ఒక గుండువచ్చి ఒక ఇండియన్ కానిస్టేబుల్ కాళ్ళు గాయపరిచింది. ఈ దుస్సంఘటన మొన్న జులై 16న జరిగింది. ఇండియన్ పోలీసు దళం కూడా తగినట్టుగా బుద్ధి చెప్పవలసి వచ్చింది ఆత్మరక్షణకోసం.

ఉస్మానియా సెనేటు ఎన్నికలు

శాసనసభ, పరిషత్తు నియోజకవర్గాలనుండి

హైదరాబాద్, జులై 21

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నియోజకవర్గంనుండి ఉస్మానియా యూనివర్సిటీ సెనేటుకు యీ దిగువ పేర్కొనబడిన వారు పోటీలేకుండా ఎన్నికయ్యారు-

శ్రీయుతులు కె. అచ్యుతరెడ్డి, డా॥ ఎం. చెన్నారెడ్డి, డా॥ ఎం-ఎస్-లక్ష్మీపరసయ్య, సి- పాచ్- రాజేశ్వరరావు, వాసుదేవ కృష్ణాజీనాయక్-

శాసన పరిషత్తు నియోజకవర్గం నుండి పోటీలేకుండా ఎన్నికైనవారు వీరు:

శ్రీ మతి ఫైజున్నీసా బేగం, శ్రీ వై- సూర్యనారాయణరావు-

వీరు సెనేటు సభ్యులుగా ఐదేళ్ళుగాని లేదా వారు ఆ నియోజకవర్గం నుండి ఎన్నికైనందున శాసనసభ, పరిషత్తుల్లో సభ్యులుగా ఉన్నంతకాలం [వీరి తక్కువవ్యవధి ఐతే అది అమలు జరుగుతుంది]గాని ఉంటారు.

కచ్ జిల్లాలో వరదలవల్ల మరణాలు

సంఖ్య 21 కి పెరుగుదల

రాజ్‌కోట్, జులై 21

కచ్ జిల్లాలో గడచినవారం వచ్చిన వరదలవల్ల మరణించినవారి సంఖ్య 21కి పెరిగినది- నిన్నటివాలుగు శవాలు దొరికాయి-

నిన్నటివరకు ఈజిల్లాలోని బన్ని, రావర్ ప్రాంతాలలో భారీవర్షాలు కురిసాయి. బన్నికి ఇతర ప్రదేశాలతో పూర్తిగా సంబంధాలు తెగిపోయినవి-

మైసూర్-బొంబాయి సరిహద్దు ఆందోళన

సమసి పోయినదని

బొంబాయి ముఖ్యమంత్రి

బెంగుళూరు, జులై 21

మైసూర్, బొంబాయి సరిహద్దు ప్రాంతాలలో ప్రస్తుతం ఎట్టి ఆందోళన లేదని, ఇక్కడి ప్రజలు ఆందోళనవల్ల విసిగి పోయినారని పరిస్థితులు ప్రశాంత పడినవని మైసూర్ ముఖ్యమంత్రి బి. డి జట్టి తెలిపారు.

(శుక్రవారం) 21-7-1959 గొప్ప విడుదల

తా॥ పద్మిని, రాజసులోచన శివాజీగణేశన్, ఎన్. ఎన్. కృష్ణ, టి. ఎ. మధురం

దొరైస్వామి.

ఒకే వ్యాయం:

ప్రభాత్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

ఆటల సమయములు:- 3-30, 6-30, 9-30 గం॥

లక్ష్మి - వరంగల్.

(Bahar) మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

20 వ సంయుక్తవారము.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు వారి

ఇల్లరికం

నాగేశ్వరరావు, జమున, గిరిజ, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి, ఆర్. నాగేశ్వరరావు.

కమల్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్, రాజరాజేశ్వరి వరంగల్.

ఆటలు: 6-15, 9-30 గం॥

(Trupix) నవయుగ రిలీజ్.

10 వ సంయుక్త వారం

మారిందిలే కథ మారిందిలే

నీకన్న చక్కని వాడోయ్, కంటికి నచ్చినవాడోయ్!

నవశక్తి ఫిల్మ్సు వారి

మాయంబిమహాలక్ష్మి

నటీ నటులు: జమున, గుమ్మడి, గిరిజ, హరనాథ్, రమణారెడ్డి, సూర్యకళ, కృష్ణారావు.

సాగర్ హైదరాబాద్ & చిత్ర సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-15 9-30 గం॥

(Nima) నవయుగ రిలీజ్.

4 వ సంయుక్త వారము.

సంతోషకరమైన నాటకము వినోదముతో కూడిన గొప్ప చిత్రం.

నిషాత్ ఫిల్మ్స్

* జరబచ్‌కే *

తా॥ జానీవాకర్, సుధా, సురేష్, టానీవాకర్, షమ్మి & మురాద్.

దీపక్ మహల్ హైదరాబాద్. ప్యారడైజ్ (పర్‌కండిషన్డు) సికింద్రాబాద్

ఆటలు: 6-30, 9-30 గం॥

(NIMA) శ్రీ కాలాజీ పిక్చర్సు విడుదల.

ఒక పిల్లి—చక్కని యువకుడు

అనగా అనగా ఒకప్పుడు...

ఒక ఊళ్లో ఒక పిల్లి ఉండేది. అది ఒక మంచి చక్కని యువకుణ్ణి మోహించింది. పిల్లి బంతువాయెను. యువకుడేమో మానవుడాయెను. ఎట్లా కుదురుతుంది? పాపం దాని అవస్థచూచి జాలిపడి ఒక దేవత ఆ పిల్లిని అందమైన పిల్లనుగా మార్చివేసింది. ఆ అమ్మాయి చక్కదనానికి యువకుడు ముగ్ధుడై ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు.

పిల్లి మనిషిగా మారిన తరువాత అది తన పెనుకటి స్వభావం మానుకున్న దేమో చూద్దామని, కుతూహలపడి దేవత ఒక ఎలుకను ఆ అమ్మాయి ఎదుట వదిలిపెట్టింది. ఆ అమ్మాయి చటుక్కున ఎలుకను వేటాడి దాన్ని పట్టుకుంది. దేవతకు ఆశాభంగమై ఆ అమ్మాయిని తిరిగి మామూలు పిల్లినిగా మార్చింది.

దురదృష్టవంతుడైన ఆ యువకుడికి భార్య అంటే ప్రాణం. అందువల్ల ఎంతో దుఃఖపడ్డాడు. "అయ్యో! నేనే కనక ప్యారిస్ మిఠాయిల డబ్బా ఒకటి కొని తెచ్చి నా భార్యకు ఇచ్చిఉంటే, ఆమె ఎలుకను పట్టుకొనేది కాదు. మే మిద్దరం చిరకాలం హాయిగా కాపురం చేసేవాళ్లం!" అని వ్యసనపడ్డాడు.

నీతి: మీకు ప్రియమైన వారిలో ఎవరో ఒకరికి ప్యారిస్ మిఠాయిలంటే ప్రాణం

Parry's

ప్యారిస్ మిఠాయిలు ఎంతో రుచిగా ఉంటాయి. పరిశుద్ధమైనవి. పుష్టికరం కూడ. అవి విడిగాగాని రు 1.75 నుంచి రు 5/- వరకు అందమైన నగిషీ డబ్బాలలోగాని లభిస్తాయి.

తయారీ: ప్యారిస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

PRS: 582

నగర వార్తలు

అస్సాం వరదబాధిత నిధికి "ఫ్యాషన్స్" విరాళం

ఫ్యాషన్స్ (ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్) సంస్థవారు అస్సాం వరద బాధిత నిధికై యథాశక్తి విరాళం ఇచ్చే నిమిత్తం జులై 20 నుండి ఆగస్టు 5 వరకు తమ అన్ని శాఖలకుచేరే ఉన్ని, నిల్కు వస్త్రాలపై తాము సూచించే రేట్లనుండి వస్త్రానికి 5 నయాపైసల చొప్పున విడిగా వంచి వసూలు చారు నగరంలోని వారు తమ శాఖలకు 5 వ ఆగస్టులోగా పాతవస్త్రాలను ఇస్తే వాటిని బాగు చేసి శుభ్రపరచి వరద బాధితుల వాడకానికై 20 వ తేదీలోగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ [ఎ.పి.] అధ్యక్షునికి అందజేస్తామని కూడా వీరు ప్రకటిస్తున్నారు.

... .

విద్యుచ్ఛక్తి పనివారలసంఘం

విద్యుచ్ఛక్తిశాఖ పనివారల సంఘం [ఐ. ఎన్. టి. యు. సి.] ప్రతినిధివర్గం యూనియన్ ఉపాధ్యక్షులు ఎమ్. ఎ. రషీద్ వాయకత్వంలో పి.డబ్ల్యు.డి. కార్యదర్శిని కలసి హనుమంతరావు కమిటి సిఫారసుల దృష్ట్యా ఇంతవరకు గ్రేడ్ల వర్గీకరణ జరుగలేదని ఆ పని ఎంతవరకు అభివృద్ధిని సాధించినదో యూనియన్‌కు తెలుపవలసినదిగా ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

ఈ వర్గీకరణ వ్యవహారాన్ని ఒక స్పెషల్ ఆఫీసర్ చూస్తున్నారని ఆతని రిపోర్టు అందగానే తగు నిర్ణయం తీసుకొనబడగలదని పి.డబ్ల్యు.డి. శాఖ కార్యదర్శి ఈ ప్రతినిధి వర్గానికి తెలిపారు-

... ...

లఘుపరిశ్రమల సలహాసంఘం

హైదరాబాదులోని పారిశ్రామిక సహకారసంస్థల సమాఖ్య (లిమిటెడ్) గౌరవ కార్యదర్శిని చిన్నరకం పరిశ్రమల రాష్ట్రసలహా సంఘంలో సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. ఈయన పైసమాఖ్యకు ప్రతినిధ్యం వహిస్తున్నారు.

కల్తీ ఆహారపదార్థాలు

నిజాం రాజ్యాదు నగరంలో ఆహార పదార్థాల కల్తి నిరోధానికై కార్పొరేషన్ హెల్తు ఆఫీసర్ సూచించిన ఒక ప్రయోగిక స్కీమును కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ఆమోదించినది. ఈ స్కీముపై ఏటా రు 20వేలు ఖర్చు కాగలదు. కల్తీ ఆహారపదార్థాల నేకరించి కార్పొరేషన్ అధికారులు ఈ స్కీముక్రింద వారాయణగూడాలోని ప్రభుత్వ లేబొరేటరికి పంపుతారు. ఒక సంవత్సరం తర్వాత ఈ స్కీము విస్తరణను గూర్చి హెల్తుఆఫీసర్ సమర్పించే నివేదిక దృష్ట్యా కార్పొరేషన్ నిర్ణయాన్ని తీసుకొనగలదు.

... .

తిరుమలై కొండలు

తిరుపతి అని సాధారణంగా పిలువబడు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, తిరుపతి కొండలపైగల ప్రదేశం కొరకు ఉద్దేశింపబడిన తరతి, తపాలా కార్యాలయానికి తిరుపతి అనిగాక తిరుమలైకొండలు అని పిలువబడుతుందనీ, తిరుపతి పేరుతోగల కార్యాలయం కొండలకు దిగువనగల తిరుపతి పట్టణం కొరకు మాత్రమే ఉద్దేశింపబడినదని అందరిసమాచారార్థం తెలియచేయడమవుతున్నది. కాబట్టి కొండలపై శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో బట్వాడా చెయ్యడానికై పంపబడు తంతులు మొదలగువాటిని "తిరుమలై కొండలు" అని చిరునామాకు పంపవలెను. ఇందువల్ల అవి త్వరగా, సరిఅయిన చిరునామాకు అందటానికి వీలుంటుంది.

... ...

శ్రీ దుర్గా నాట్య కళామండలి

చిక్కడపల్లిలోని శ్రీ దుర్గానాట్య కళామండలి సర్వసభ్య సమావేశం 19 వ తేదీన ఆంధ్రవిద్యాలయ హైస్కూలులో జరిగి ఈ దిగువవారు ఎన్నుకొనబడిరి:

మల్లాగౌడ్ [పోషకులు], ఎన్. రామయ్య [అధ్యక్షులు], వి. సుబ్బారావు [కార్యదర్శి], ఎన్. నాగేశ్వరరావు [సహాయ కార్యదర్శి], సుబ్రహ్మణ్యం [కోశాధిపతి] విజయరాఘవాచార్య [డైరెక్టరు].

దిక్కాంకాఫ్ ఇండియాలిమిటెడ్

కాంకాఫ్ ఇండియా జూన్ 31 వ తేదీతో అంతమయ్యే ఆరునెలలలో జరిపిన వ్యాపారంవల్ల రు.2811076.81లు లాభం ఏర్పడింది [దీనిపై పన్ను ఉంటుంది.] దీనికి బాట్ ఫార్వర్డు మొత్తం అగు రు. 1279476.54 కలపాలి, కాగా మొత్తము రు. 4090552.85 తేలుతుంది. డైరెక్టర్లు యీ మొత్తాన్ని దిగువ తీరున ఖర్చుపెట్టారు:

రు. 1800000 ఏడాదికి 12 శాతం రేటు చొప్పున [వాటాకు రు. 8] తాత్కాలిక డివిడెండుగా; వచ్చే అర్ధసంవత్సరానికి రు- 2290552.85 కారీ ఫార్వర్డు-

... ...

ప్రాంతీయ భాషా పరీక్షలు

1958 ఆగస్టులో జరిగిన ప్రాంతీయ భాషా పరీక్షలో ఫెలయినందుకుడిక్కాజి చేయబడి పూర్వ హైదరాబాదు రాష్ట్ర ప్రాథమిక పాఠశాలలోలతిరిగి నియమింపబడిన వారి సౌకర్యార్థం పాత సెలబస్ మరియు పాఠ్యపుస్తకాల మేరకు మరొకమారు రాష్ట్రప్రభుత్వము ఈపరీక్షను జరుపగలదు.

ఏప్రిల్ 1960 లో ఈ ప్రాంతీయ భాష పరీక్ష జరుగుతుంది. పరీక్ష తేదీలు దరఖాస్తుతీసుకొనబడు తేదీలు పరీక్షా సుంకం తర్వాత ప్రకటింపబడుతుంది. ఈ సందర్భంలో అవసరమైన వివరాలను జిల్లా అధికారులనుండి పొందవచ్చును-

... .

మహాకాళి జాతర

సికింద్రాబాద్‌లో ప్రతియేటా జర్గే మహాకాళి జాతర ఈనెల 26 నుండి 28 వరకు జరుగుతుంది. ఈసందర్భంగా దుకాణాదారులు తిను బండారాలు మొదలయినవి పరిశుభ్రంగా దుమ్ము ధూళికిగాని, ఈగలకుగాని ఎరకాకుండా ఉంచి అమ్మడంద్వారా పారిశుద్ధ్యానికి యాత్రికుల ఆరోగ్యానికి తోడ్పడాలని సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేస్తున్నది. లేనిచో అటువంటి వస్తువులు స్వాధీనపరుచుకోబడి ధ్వంస మొనర్చబడుతాయి-

....

విమర్శక సమితి

విమర్శక సమితి సమావేశం ముషీరాబాద్ సురభివనంలో 19 వ తేదీన జరిగింది. నాటక ప్రదర్శనాలపై చర్చ జరిగింది. ఆంధ్ర దేశములో నటులూ, నాటకాలూ ఉన్నప్పటికీ సమర్థులైన ప్రయోక్తలు లేరని సమాజాలుగా యేర్పడిన నాటకాలే బాగుంటవి కాని పొత్సాహికులవల్లగాని, కిరాయి నటులవల్లగాని నాటక కళ అభివృద్ధి పొందదని, సంగీత నాటక అకాడమీ, ఆంధ్ర నాటకకళాపరిషత్తు థియేటరు సెంటరు మొదలయిన సంస్థలు తగిన నాటకాలూ, సమాజాలూ లేనిదే నాటకళాలను నిర్మించి లాభం లేదనీ చర్చాంశంలోతేల్చారు. సమావేశానికి శ్రీ మల్లాదివేంకటకృష్ణశర్మ అధ్యక్షత వహించారు.

...—

వరంగల్ డి.సి.సి. పునర్నిర్మాణం

డెమోక్రాటిక్ పార్టీలో చేరిన వారిస్థానంలో కొత్తవారి నియామకం

వరంగల్, జులై 21

వరంగల్ జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈనెల 9 వ తేదీన శ్రీ ఎన్. యతిరాజరావు అధ్యక్షతన హనుమకొండలో జరిగింది.

జిల్లా వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు సమీక్షించి అంతటా కాంగ్రెసు అభ్యర్థులు అధిక మెజారిటీతో విజయం పొందటంపట్ల కార్యవర్గం హర్షం ప్రకటించింది.

డెమోక్రాటిక్ పార్టీలో చేరుతూ కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా లిచ్చినందున జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ గంగు సత్యనారాయణ, శ్రీ యస్. రామాచారి (జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి), శ్రీ కూరెల్లి పీరయ్య (జిల్లా కాంగ్రెసు కోశాధికారి), శ్రీ దేవరకొండచంద్రమౌళి (జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు), శ్రీ మాచర్ల లింగయ్య [జిల్లాకాంగ్రెసు ప్రతినిధి]లను ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించాలని నిర్ణయించబడింది.

మానుకోట మండల కాంగ్రెసు అధ్యక్షులు డి. సి. సి. కార్యవర్గ సభ్యులు అయిన శ్రీ జె. మన్ మోహన్ రెడ్డి పంచాయతి ఎన్నికలలో కమ్యూనిస్టులతో కలిసి కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశారన్న మానుకోట తాలూకా కాంగ్రెసు రిపోర్టు చర్చించి వారిని సస్పెండుచేస్తూ వారిపై వచ్చిన ఆరోపణలు విచారించి జులై ఆఖరులోగా రిపోర్టు అందజేయగోరుతూ శ్రీ ఇ వెంకట్రామ నర్సయ్య (ఎం.ఎల్.ఏ) కన్వీనరుగా శ్రీ యు తు లు యం. వెంకట్ రాములు (టి. సి. సి. ప్రెసిడెంటు జనగామ) శ్రీ జి. నర్సయ్య (టి. సి. సి. సెక్రటరీములుగు)సభ్యులుగా విచారణసంఘంనియమింపబడింది.

కాంగ్రెసు క్రమశిక్షణ చర్యను ఉల్లంఘించిన సభ్యులపై ఇక ముందు వచ్చే ఆరోపణలన్నింటిని విచారించి అవసరమయిన చర్య గైకొనుటకు అధ్యక్షులకు అధికారం ఇవ్వబడినది.

మానుకోట తాలూకా కుమ్మరికుంట్ల గ్రామ పంచాయతి సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జరిగిన అల్లరులను విచారించిన సబ్‌కమిటి రిపోర్టు ఆమోదింపబడింది. శ్రీరఘోత్తమరెడ్డి (ఎం. ఎల్. సి) పై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటికి సిఫారసు చేయబడినది

డెమోక్రాటిక్‌పార్టీలో చేరిన డి. సి. సి. కార్యవర్గ సభ్యులలో ఏర్పడిన ఖాళీలను పూర్తిచేస్తూ అధ్యక్షులు శ్రీ యస్. యతిరాజరావు శ్రీ మారం శేఖరయ్యను ఉపాధ్యక్షులుగను శ్రీ వి. గోవిందరావును కార్యదర్శిగా, డాక్టర్ టి. యస్. మూర్తిని కోశాధికారిగా, శ్రీ వి. ధర్మారెడ్డి, శ్రీమతి కె. కనకరత్నమ్మ (ఎం. ఎల్. ఏ)లను కార్యవర్గ సభ్యులుగా నియమించారు ప్రస్తుత కార్యదర్శి శ్రీ ఏ పూరు లక్ష్మారెడ్డి [ఎం. ఎల్. సి] ప్రధాన కార్యదర్శిగాను శ్రీయుతులు వి గోవిందరావు డి. మాధవరావు కార్యదర్శులుగాను వ్యవహరిస్తారు.

—...

[2 వ పేజి తరువాయి]

1945 నుండి 48 వరకు బుర్రథల ప్రచారం ద్వారా జాతీయ పోరాటంలో సైతము పాల్గొని రెండు సార్లు రిమాండు మొదలగు శిక్షలననుభవించారు.

పెద్ద పెండ్యాల గ్రామములో చేనేత సహకార సంఘమును స్థాపించుటకైకృషిచేసి అప్పటినుండి నేటివరకు కార్యదర్శిగా పనిచేయుచున్నారు.

న్యూయార్క్ ప్రతి

న్యూయార్క్, జులై 21

ప్రారంభం	32.34
ముగింపు	32-30

లేఖావళి

దేవరకొండలో బస్సుస్టాండు అవశ్యకత

ఆర్యా!

వ్యాపార రీత్యా దేవరకొండ చాలా ప్రాముఖ్యము గాంచినది. ప్రతిరోజూ పలువిధములైన పనుల విషయమై ప్రయాణీకులు ఇక్కడికి వస్తూ వుంటారు కాని వీరి సౌకర్యమునకై బస్సుస్టాండు లేదు. ఇక్కడి నుండి రోజూ పది బస్సులు నడుస్తూ వుంటవి. ముఖ్యముగా నాగార్జున సాగర్ నిర్మాణము జరుగుచుండుటచే ప్రయాణీకులు, కూలివాండ్లు ఎక్కువ సంఖ్యలో ఇక్కడికివస్తూ వుంటారు. వర్షమునకు, ఎండకు, ప్రయాణీకులు పడు అవస్థ వర్ణించలేము. కాబట్టి బస్సుస్టాండు త్వరలో నిర్మించాలని కోరుచున్నాను. ఇట్లు

సయ్యద్ హుస్సేన్,
దేవరకొండ.

కళాశాలల్లో వేదవిద్యార్థుల అసోసియేషన్లు

ఆర్యా!

నేడు కళాశాల విద్యార్థుల్లో అధిక భాగం వేదవారే. కొన్ని ప్రత్యేకమయిన తరగతులవారికే పుచితవిద్యా సౌకర్యాలు లభిస్తున్నాయి. ప్రభుత్వం వేదవిద్యార్థుల గురించి ఏమాత్రం ఆలోచించలేకపోతోంది.

గుంటూరు హిందూ కళాశాలలో రెండు సంవత్సరాల క్రితం అప్పటి కళాశాల విద్యార్థి యూనియన్ అధ్యక్షులును, జిల్లా విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షులును అయిన శ్రీ కొంపల్లి బ్రహ్మానందరావు వేదవిద్యార్థుల అసోసియేషన్ ఒకదాన్ని తీవ్రమైన కృషిచేసి ఏర్పరచినారు. అందువల్ల వేద విద్యార్థులకు కొంత సహాయం కలుగుతోంది

ప్రతి కళాశాలలోనూ ఇదే విధముగా వేదవిద్యార్థుల అసోసియేషన్ ఒక దాన్ని ఏర్పాటు చేయటం చాలా అవసరం. ప్రభుత్వం ఇతోధికంగా ధన సహాయం చేయాలి. ప్రవేశ రుసుముతోపాటు కళాశాల అధికారులు కొంత పైకాన్ని వసూలు చేయాలి. విద్యార్థిఆర్థికస్తోమత, విద్యానైపుణ్యం లనుబట్టి తగుసహాయం చేయాలి. వేద విద్యార్థులకు హాస్టల్సు నిర్మించి, కుల మతాలతో సంబంధం లేకుండా అందులో ప్రవేశం వుండాలి. ఆ విధంగా చేస్తే గాంధీజీ సిద్ధాంతాని కనుగుణంగా అస్పృశ్యతానివారణ, సర్వ మానవ సౌభ్రాత్రం వారికి అలవడుతుంది

కనుక ఈ విషయాన్ని గురించి అధికారంలో వున్నవారూ, లేనివారూ అందరూ కృషిచేయవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను. ఇట్లు

భవదీయ,
నండూరి గోపాల కృష్ణమూర్తి,
హైద్రాబాద్.

సరూర్‌నగర్ ఖాదీ గ్రామోద్యోగ విద్యాలయం

హైదరాబాద్, జులై 21

సరూర్ నగర్ లోని ఖాదీ గ్రామోద్యోగ విద్యాలయం శిక్షితులకు గాంధీ విధానంలో చక్కని శిక్షణను గరపి వారిని ఉత్తమ పౌరులుగా మార్చడానికి కృషి చేస్తున్నది.

ఈ విద్యాలయంలో సేల్సుమన్ కోర్సు, ఖాదీ కార్యకర్తకోర్సు నిర్వహించబడుతున్నవి. అందు సేల్సుమన్ కోర్సు ఆరు మాసాలపాటు సాగుతుంది. ప్రస్తుతం 12 గురు బాలికలు, 17 గురు బాలురు యీ శిక్షణను పొందుతున్నారు. అందు 10 మంది బాలికలు కేరళకు. ఒకరు ఆంధ్రకు, మరొకరు మహారాష్ట్రానికు చెందిన వారు-

ఖాదీ కార్యకర్త కోర్సు 18 మాసాలపాటు ఉంటుంది. అందులో 15 మాసాలు విద్యాలయంలో థియరీ, ప్రాక్టికల్స్ బోధించబడును. 3 మాసాలు ఉత్పత్తి కేంద్రాలలో పని చేయాలి. ఈ కోర్సులో 7 గురు బాలికలు, 24 గురు బాలురు ఉన్నారు.

నూలు వడుకుట, నేత, క్లీనింగ్, డైయింగ్ డిజైనింగ్ లాటి వివిధ పనులలో శిక్షణ గరపబడుతుంది. ఇదిగాక తిలఘాణా, సబ్బు పరిశ్రమ, దంపుడు బియ్యం పరిశ్రమకు సంబంధించిన అంశాలు బోధించ బడుతాయి.

గాంధీజం, సర్వోదయం, కేపిటలిజం, సోషలిజం, కమ్యూనిజం, గ్రామ ఆర్థిక వ్యవస్థ మున్నగు అంశాలు కూడ బోధించబడుతాయి. జేనికు విద్యలో వలె క్రమశిక్షణలో విద్యార్థులు మెలగాలి.

18 సంవత్సరాలకు పైబడిన వయస్సుగల మెట్రిక్యులేట్లను ఖాదీ సమితి యీ శిక్షణకు ఎంపిక చేస్తుంది. శిక్షణ అనంతరం ఉద్యోగాలను విధిగా ఇవ్వాలనే నియమంఉంది. శిక్షణ కాలంలో నెలకు రు- 40 స్టయిపెండ్ యివ్వబడుతుంది.

"నయీజిందగీ" సంపాదకుడుగా పనిచేసిన ప్రొ॥ షెర్మన్ యీ విద్యాలయానికి ప్రిన్సిపాల్.

—

సోవియట్ బాలలకు సౌకర్యాలు

మాస్కో, జులై 21

సోవియటు దేశంలో దాదాపు 8కోట్లమంది బాలలు బాలోద్యాన వనాలలోను శిశుపోషణాలయాలలోనూ శిక్షణను పొందుతున్నారు. పాఠశాలాపూర్వపు (ప్రీ స్కూల్) విద్యాసంస్థల సంఖ్యను ఇంకా అభివృద్ధి చేయాలని సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సోవియటుదేశ మంత్రిమండలి ఈ మధ్య తీర్మానించాయి సప్తవర్ష ప్రణాళికా కాలంలో ఈ విద్యాసంస్థల్లో వసతి రెట్టింపు చేయబడుతుంది-

సోవియట్ దేశంలో ప్రతివిద్యార్థికి చదువు ఉచితంగా చెప్పబడుతుంది. ఈ నాడు సోవియట్ రష్యాలో దాదాపు 200,000 పాఠశాలలు ఉన్నాయి. 1965 నాటికల్లా విద్యార్థులసంఖ్య 8 కోట్లనుండి 38.84 కోట్ల వరకు పెరుగుతుంది-

సోవియటుదేశంలో బాలల కోసం ప్రత్యేకంగా నాటకశాలలు, సినిమా హాళ్లు, గ్రంథాలయాలు నిర్మింపబడ్డాయి, వారికి ప్రత్యేకంగా పత్రికలు, పుస్తకాలు, మ్యాగజైన్లు అచ్చువేయబడుతున్నాయి- గత ఒక్క సంవత్సరంలోనే మొత్తం20కోట్ల పుస్తకాలు పిల్లలకోసం అచ్చువేయబడ్డాయి,

బాలసంఘాల కోసం మూడువేల విశాలమైన భవనాలు కేటాయింపబడ్డాయి- బాలలు క్రీడల్లో పాల్గొనడానికీ, వారికి ఉన్న అభిరుచులను పెంపొందజేసుకోడానికీ అవసరమైన సౌకర్యాలన్నీ ఆ భవనాల్లోఉన్నాయి.

దివాన్ దేవిడి వద్ద
గొప్ప వేలం
26-7-1959 ఆదివారం
ఉ॥ 10-0 గంటలకు.
లిక్విడేటర్, హైదరాబాద్ టానెరీస్ లిమిటెడ్ వారి ఉత్తరువుల ప్రకారము పెద్దమొత్తంలో గల పరనుచేయబడి, రంగులలో గల తోళ్ళు మరియు పెద్ద మొత్తములోగల రంగూన్ చేక్కొయ్య దూలములు రాఫ్టర్లు, తలుపులు, కిటికీలు, వందలాది జింకుషీట్లు, ఇనుపకమ్ములు, గర్డర్లు, ఐరన్ యాంగిల్, అల్యూమినమ్‌స్ట్రిప్, ఐరన్‌స్క్రాప్, ఇంకా ఫర్నిచర్ కాగితి, అలంకరణ వస్తువులు, డ్యూరీలు, పంఖాలు, సైకిళ్ళు మరియు అనేకములైన ఉపయోగాత్మక వస్తువులు.
తనిఖీ 25 జులై.
జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్, ఫోన్ 5111.

కృష్ణానుండి గుంటూరు జిల్లాకు గ్రామాలమార్పిడి

హైదరాబాద్, జులై 21

కృష్ణాజిల్లా దివి తాలూకాకు చెందిన యీ క్రింది గ్రామాలను గుంటూరు జిల్లా తెనాలి తాలూకాకు మార్చడానికి ప్రభుత్వం ఆమోదించింది. యీ మార్పిడి తక్షణమే అమల్లోకి వస్తుంది:

1. సుగ్గులంక, 2. చింతలంక, 3. గాజులంక, 4. పోతర్లంక, 5. తోకలవారిపాలెం, 6. ముస్తాఫానగర్, 7. తుర్కపాలెం, 8. శివరాంపురం, 9. తిప్పలకుట్ట, 10. కిష్కింధపాలెం, 11. తడికెలపుడి, 12. జువ్వలపాలెం.

.....

తెలుగుమాట్లాడు విద్యార్థులకు ఉపకార వేతనాలు

హైదరాబాద్, జులై 21

భారతజాతికిచెంది విదేశాలలో నివాసమేర్పరుచుకున్న తెలుగు మాట్లాడువారిభాష, సంస్కృతిని పరిరక్షించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం తెలుగు మాట్లాడు ముగ్గురు విద్యార్థులకు ఉపకార వేతనాలు బహూకరించడానికి నిశ్చయించబడినది. ఈ నిశ్చయం దృష్ట్యా 1959-60 సంవత్సరానికి దిగువ ఇద్దరు అభ్యర్థులకు యీ ఉపకార వేతనాలు బహూకరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. శ్రీ సన్నాపి, శ్రీ వి. శ్రీనివాసులు; యీ సంవత్సరం మూడవ ఉపకారవేతనాన్ని ఎవ్వరికైనా బహుకరించడం అవసరమని ప్రభుత్వం భావించడంలేదు.

...—

పనివారల సంక్షేమంపట్ల శ్రద్ధచూపాలి

అది యజమానుల ధర్మమని కేంద్ర మంత్రి శ్రీనందా

అలహాబాద్, జులై 21

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ పారిశ్రామిక యజమానుల అఖిల భారత సంస్థ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ యజమాని - పనివాని సంబంధాలలో ఐక్యభావం ఉండాలని అన్నారు- పారిశ్రామిక ఉత్పత్తిని అధికంచేయడంలో కార్మికులు పూర్తిగా సహకరించాలి-

నేడు చాల వెనుకబడిఉన్న కార్మిక వర్గ సంక్షేమం మీధర్మం అని ఆయన యజమానులకు చెప్పారు-

కార్మికులమేనేజిమెంటులోపాల్గొనే పద్ధతాల్ని హాలంటరీప్రాతిపదికపై అమలు జరపవలసిందిగా ఆయన యజమానుల్ని కోరారు. పరిశ్రమ ప్రశాంతంగా పనిచేయడానికి క్రమశిక్షణ కోడ్‌ను అవలంబించాలన్నారు.

...—

జెనీవా చర్చలపట్ల ఐక్యఆందోళన

వాషింగ్టన్, జులై 21

బెర్లిన్ సమస్యపై జెనీవాలో జరుగుతున్న విదేశాంగమంత్రుల సమావేశం జయప్రదం కానందుకు ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ ఆందోళన వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది-

శిఖరాగ్ర సమావేశం జరిగే అవకాశాలు సన్నగిల్లినట్లు కూడా ఆయన భావిస్తున్నారు- కృశ్చేవ్ కూడా పశ్చిమ రాజ్యాల్ని విమర్శించడమే గాని శిఖరాగ్ర సమావేశంపట్ల శ్రద్ధ చూపడంలేదని ఆయనభావిస్తున్నారు- పశ్చిమ రాజ్యాల్ని చిలదీయాలనేదే రష్యా విధానంగా కనిపిస్తున్నది-

జెనీవాలో విదేశాంగ మంత్రుల సమావేశం పురోగమిస్తే శిఖరాగ్ర సమావేశానికి ఐసెన్‌హోవర్ సిద్ధపడగలరట-

మీ పిల్లలు బలముగా మంచిరుచికు తియ్యనిటానిక్
జీ ప్లా
బాలామృతం మరియు గ్రేప్ వాటర్

24.7.59 (శుక్రవారం) గొప్ప విడుదల
చలనచిత్ర చరిత్రలో ఇదివరలో ఎన్నడూ వెండితెర నలంకరించని గొప్ప పౌరాణిక చిత్రం.
ప్రతి కుటుంబము చూడవలసిన చిత్రము.
శ్రీ రామభక్త హనుమాన్, జింబో చిత్రములు సమర్పించిన
బసంత్ పిక్చర్స్ వారి గొప్ప నవీన చిత్రం.
* వీరఘటోత్కచ *
(గేవాకలర్ సీనులు)

సంగీతం: చిత్రగుప్త-
ఒకే ప్రాయము:
ప్యారడైజ్ & ? ? ?
సికిందరాబాద్ హైదరాబాద్
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.
(NIMA)

నేడే చూడండి! నేడే చూడండి!
రవికళా చిత్రా వారి
రాణీ రూప్‌మతి
కా॥ నిరూపరాయ్, భారత్‌భూషణ్, పద్మిని చౌంకర్, అమర్‌నాథ్, బి. ఎమ్. వ్యాస్, ఉల్లాస్.
సంగీతం & దర్శకత్వం: ఎస్. ఎన్. త్రిపాఠి.
అశోక్ & మనోహర్
హైదరాబాద్. సికిందరాబాద్.
షీష్ మహల్ - అమీర్‌పేట.
అటల సమయాలు: 6-30, 9-30 గం॥
(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ విడుదల.

24-7-59 (శుక్రవారం)నుండి గొప్పవిడుదల.
మల్లయుద్ధములో రాజ్‌కపూర్ అండ్ షేక్ ముక్తార్ అను ఇద్దరు వస్తాదుల పోటి.
షేక్ ముక్తార్ సమర్పించు:
"దోఉస్తాద్"

కా॥ రాజ్‌కపూర్, షేక్ ముక్తార్, మధుబాల, సులోచన.
సంగీతం:- ఓ. పి నయర్.
ఒకే ప్రాయము.
దిల్ షాద్ & మినర్వా
హైదరాబాద్. సికిందరాబాద్.
శుక్ర, శని, ఆదివారములలో 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30 గం॥
తదుపరి మార్పు: సాదియా- బొరంగాబాద్.
(Nima) దిల్ షాద్ ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్.

Edited Printed and Published by NNarotham Reddy M A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad(AP

ఉస్మానియా యూనివర్సిటీ
ప్రకటన
సెనేట్ కు ఎన్నిక
స్థానిక సంస్థల నియోజకవర్గము

1959 ఉస్మానియా యూనివర్సిటిచట్టము యొక్క సెక్షను 17 లోని క్లాజు III సబ్ సెక్షను 2 ప్రకారము, ఉస్మానియా యూనివర్సిటి సెనేట్ కు స్థానిక సంస్థల నియోజకవర్గముద్వారా (యూనివర్సిటి ప్రాంతములోని ప్రతి జిల్లాయందుగల మున్సిపాలిటీ కమిటీల సభ్యులు, జిల్లా బోర్డులు మరియు గ్రామ పంచాయతీల అధ్యక్షులయిన సభ్యులు) ఒక సభ్యుని ఎన్నికకు 1959 ఆగస్టు నెలలో వరంగల్ జిల్లాలో జరుగునని ఇందుమూలముగ తెలియజేయడమైనది.

ప్రతి ఎన్నికచారుడు మంచి విద్యాయోగ్యతగల వ్యక్తిని ప్రతిపాదించు స్వేచ్ఛగలదు. ప్రతి నామినేషను ఎన్నికచారుచే వ్రాతపూర్వకముగానూ, మరో ఎన్నికచారుచే వ్రాతపూర్వకముగా బలపరచబడి వుండవలెను. అట్టి ప్రతి నామినేషను నిర్ణీతఫారములో వుండి, నియమింపబడు వ్యక్తి సెనేటుకు ఎన్నికఅయ్యేయెడల సేవచేయుటకు వొప్పుకొనుచూ వ్రాతపూర్వకముగా పత్రమును జతపరచవలెను.

నామినేషను పత్రములను కవరులోపెట్టి కవరుపైన "స్థానిక సంస్థల నియోజక వర్గములచే సెనేటుకు నియమించుటకు" అని వ్రాసి రిజిస్టరు పోస్టులో వరంగల్ కలెక్టర్ పర్సనల్ అసిస్టెంట్ మరియు కలెక్టరుచే నియమింపబడిన రిటర్నింగ్ ఆఫీసరుకు 30-7-1959 గురువారము సాయంత్రము 4-0 గం॥ కు అందునట్లు పంపవలెను. లేక పై తేదీలోపు రిటర్నింగ్ ఆఫీసరుకు ఆఫీసు పనిచేయువేళలలో స్వయముగాకాని లేక మనిషిద్వారాగాని అందజేయవచ్చును. పైన కోరబడిన ప్రకారము నామినేషను పత్రములు రిజిస్టరు పోస్టుద్వారా లేక వ్యక్తిగతముగా లేక మనిషిద్వారా అందజేయక వేరువిధముగా పంపించేయెడల నిరాకరించబడును.

నామినేషను పత్రముల పరీక్షించుటకు జిల్లా కలెక్టరు కార్యాలయంలోని కలెక్టర్ కోర్టు హాలునందు 1959 జులై 30 వ తేది గురువారము సాయంత్రం 4-0 గం॥ కు హాజరుపరచబడును.

ఏ అభ్యర్థిఅయిన తన ఎన్నికను రద్దుచేసుకోదలచుకొనే యెడల తను వ్రాతపూర్వకంగా వ్యక్తిగతముగాగాని, లేక రిజిస్టరు పోస్టుద్వారా, లేక మనిషిద్వారాగాని రిటర్నింగ్ ఆఫీసరుకు 4-8-1959 మంగళవారం సాయంత్రము 5-0 గంటలలోపు అందునట్లు పంపించవలెను.

ఒకరికంటె యెక్కువ నియమితచారులుండేయెడల వోటర్లకు బ్యాలెట్ పత్రములు 8-8-1959 సాయంత్రం 4-0 గం॥ వరకు ఇవ్వబడును,

(బై ఆర్డర్)
(జి. జి. జేమ్స్)
కలెక్టర్ కార్యాలయం, వరంగల్, తే. 20-7-1959 — వరంగల్ కలెక్టర్, పర్సనల్ అసిస్టెంట్, మరియు రిటర్నింగ్ ఆఫీసర్.

ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్‌కు
వరంగల్ జిల్లా స్థానికసంస్థల నియోజకవర్గముల ఎన్నిక కార్యక్రమము

1. నామినేషన్ ఫారం పంపించుటకు తేది, సమయం 30-7-1959 (గురువారం) సాయంత్రం 4-0 గంటలకు.
2. నామినేషన్ ఫారం పరీక్షించుటకు తేది. సమయం 30-7-1959 (గురువారం) సాయంత్రం 4-0 గం॥
3. నామినేషన్ రద్దుచేసుకొనుటకు తేది, సమయము 4-8-1959 (మంగళవారం) సాయంత్రం 5-0 గం॥
4. వోటర్లకు అవసరమయ్యేయెడల బ్యాలెట్ పత్రముల పంపించుటకు తేది, సమయము 8-8-1959 (శనివారం) సాయంత్రం 4-0 గం॥
5. గుర్తింపబడిన బ్యాలెట్ పత్రములను రిటర్నింగ్ ఆఫీసరుకు పంపించుటకు తేది, సమయం 19-8-59 (బుధవారం) సా॥ 4-0 గం॥
6. బ్యాలెటు పత్రములను పరీక్షించి, లెక్కించుటకు తేది, సమయం 20-8-1959 (గురువారం) ఉదయం 10-0 గం॥
7. ఫలితమును ప్రకటించుటకు తేది, సమయము 20-8-1959 (గురువారము) సాయంత్రం 3-0 గం॥

(జి. జి జేమ్స్)
కలెక్టర్ కార్యాలయం, వరంగల్, తే. 21-7-1959 — వరంగల్ కలెక్టర్ పర్సనల్ అసిస్టెంట్ మరియు రిటర్నింగ్ ఆఫీసర్.